తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి

గురువారం
12 నవంబర్ 2026

పేజీలు : 8

సంక్షేమ పథకాలతో పాటు పేదలకు
ఉచిత వైద్యం, విద్య అందిస్తున్నాం

డిసెంబర్ 31 లోపు ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తేవాలి

తుంగతుర్తి నవంబర్ 11 (జనంసాక్షి)



సంక్షేమ పథకాలతో పాటు పేదలకు వైద్యం, విద్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాముఖ్యం ఇస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు, బుధవారం మండల కేంద్రంలోని వంద పడకల ఏరియా ఆసుపత్రిలో ఆస్పత్రి నిర్మాణ పనులతో పాటు ఆస్పత్రి పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు, 40 కోట్ల కు పైగా ని ధులు ఖర్చుచేసి నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు, ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని అధికారులను సంబంధిత కాంట్రాక్టర్లు ను అడిగి తెలుసుకొని పరిశీలించారు, డిసెంబర్ 31 లోపు నిర్మాణాలను పూర్తి చేయాలనీ ఆదేశించారు, కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటు గా ప్రభుత్వ ఆసుపత్రి లను తీర్చి దిద్దు తున్నామని అన్నారు, ఈ ఆస్పత్రులలో అన్ని రకాల రోగాలకు వైద్య సేవలు అందుతా యని అన్నారు, వంద పడకల ఆస్పత్రి నీ కార్పొరేట్ హాస్పిటలకు ధీటు గా అత్యా ధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నట్లు ఇం కా ఏమైనా సౌకర్యాలు కావాలంటే తనను సంప్రదించాలని అధికారులను కోరారు, ప్రశాంత వాతావరణంలో వైద్యులు పని చేసేలా వాతావరణం ఉండాలని అన్నారు, వంద పడకల ఆస్పత్రిలో అన్ని రకాల రోగా లకు సంబంధించిన డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు, డాక్టర్ వృతి చాలా పవిత్రమైనది అని విధి నిర్వహణలో సమయ పాలన పాటించాలని అన్నారు, నియోజక వర్గంలో పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు 200 కోట్ల నిధులతో తిరుమలగిరిలో ఇంటిగ్రేట్ పాఠశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అన్నారు, ఈ నిర్మాణం పూర్తయితే 2600 మంది విద్యార్థులు చదువుకోవడానికి వీలు కలుగుతుందని అన్నారు, రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పేద పిల్లలకు ఉన్నతమైన విద్యను అందించడంతో పాటు పేదవాడికి రోగం వస్తే నయం చేసుకునే ఆర్థిక పరిస్థితుల్లో రోడ్డున పడకుండా ఉండేందుకు నియోజక వర్గ కేంద్రంలో100 పడకల ఆస్పత్రి నిర్మాణం కోసం తాను తీవ్రంగా కృషి చేసినట్లు తెలిపారు, ఆస్పత్రి సిబ్బంది మదర్ తెరిసాను ఆదర్శంగా తీసుకొని రోగులకు వైద్య సేవలు అందించాలని అన్నారు, అవ సరమైతే ఆస్పత్రి ఆవరణలో డాక్టర్ల కోసం క్యాటర్స్ నిర్మాణం కోసం కృషి చేస్తానని అన్నారు, అంతేగాక ఈ ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ పథకం కింద పది లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందుతుందని అన్నారు, సంక్షేమ హాస్టల్లో చదువుకునే విద్యార్థులు వెస్ట్ చార్జీలు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిధి అని అన్నారు, గత పాలకులు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో వెనుకకు నెట్టేశారని తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం కోట్లాది రూపాయలు ఖర్చుచేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాన ని అన్నారు, తిరుమల గిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పా టు చేశానని త్వరలో మద్దిరాల నూతనకల్ మండలాలకు ఒక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు కు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, డి సి హెచ్ ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ, సొసైటీ చైర్మన్ గుడిపాటి సైదు లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, స్థానిక సర్పంచ్ మాల్లెపాక సాయిబాబా, తో పాటు గ్రామాల సర్పంచ్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాలనుపాక కేంద్రంగా బహుజనుల చారిత్రక మూలాలపై ప్రత్యేక పరిశోధన: తీన్మార్ మల్లన్న

49వ రోజుకు చేరుకున్న బీసీ రాజ్యాధికార యాత్ర

ఆలేరు నుంచి ముత్తిరెడ్డిగూడెం వరకు ఘనంగా కొనసాగిన పాదయాత్ర



మోటకొండూరు, నవంబరు 11 (జనంసాక్షి): బీసీ, బహుజన వర్గాల చారిత్రక మూలా లను వెలికితీయడంతో పాటు, సామాజిక- రాజకీయ రంగాల్లో ఆయా వర్గాలకు దక్కాల్సిన హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్ర బుధవారం నాటికి 49వ రోజుకు చేరుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నుంచి ప్రారంభ మైన ఈ యాత్ర బహదూర్పేట్, మంత ్పురి, దిలావపూర్, మోటకొండూరు, సికిం ద్రనగర్, కాటేపల్లి మీదుగా ముత్తిరెడ్డి గూడెం వరకు కొనసాగింది. మార్గమధ్యం లో ప్రజలు, మహిళలు **వార్తా లోపలి పేజీలో**

నల్గొండ జిల్లాలో నేడు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడి పర్యటన

గిరిజన తండాల్లో పర్యటించి సమస్యలపై ఆరా.. అధికారులతో సమీక్ష



నల్గొండ, నవంబర్ 11 (జనంసాక్షి): జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఐఐూ) సభ్యులు జాతోత్ హుస్సేన్ నాయక్ గురువారం (నవంబర్ 12) నల్గొండ జిల్లాలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా జిల్లాలోని గిరిజన తండాలను **వార్తా లోపలి పేజీలో**

రాజకీయ పార్టీల భాగస్వామ్యంతోనే ఓటర్ల జాబితా పారదర్శకత

కలెక్టర్ దివాకర టి ఎస్



ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 11 (జనంసాక్షి)

రాజకీయ పార్టీల పూర్తి భాగస్వామ్యం, సమన్వయంతోనే పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమగ్ర ఓటర్ల సవరణ (ఎఖీ-2026), పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో సమగ్ర ఓటర్ల సవరణ ప్రక్రియ శరవేగంగా సాగుతోందన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో నివాసంలో లేనివారు, స్థలం మారినవారు, మృతి చెందినవారు, నకిలీ/రెండోసారి నమోదైన ఓటర్ల పేరుతో ఏఎస్ డిడి కేటగిరీ కింద తొలగించిన ఓటర్లకు తుది జాబితాలో పేరు చేర్చుకోవడానికి ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని తెలిపారు. జిల్లాలోని 5 అసెంబ్లీ నియోజకవర్గాలు ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి వ్యాప్తంగా మొత్తం 1,57,854 మందిని ఏఎస్ డిడి కేటగిరీ కింద గుర్తించినట్లు తెలిపారు. ఇందులో శాశ్వతంగా వేరే ప్రాంతాలకు మారినవారు 1,01,549 మంది, మరణించినవారు 33,380 మంది, ఇతర నియోజకవర్గాల్లో ముందే ఓటు నమోదు పొందినవారు 11,004 మంది, గైర్హాజరైనవారు 11,371 మంది ఉన్నారన్నారు. వీరందరికీ సవరణ ప్రక్రియ కింద నోటీసులు జారీ చేయగా, ఇప్పటి వరకు జారీ చేసిన **వార్తా లోపలి పేజీలో**

పాల్వంచలో దారుణం

○మహిళపై ఆటో డ్రైవర్ అత్యాచారం
○ కేసు నమోదు



కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 11, (జనంసాక్షి): ఉపాధి వెతుక్కుంటూ పట్టణానికి వలసవచ్చిన ఓ నిరుపేద యువతిపై ఆటో డ్రైవర్ అఘాయిత్యానికి పాల్పడిన ఘటన పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. బుధవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన 19 ఏళ్ల యువతి బ్రతుకుదెరువు కోసం పాల్వంచకు వచ్చింది. ఈ క్రమంలో ఆమె కూలి పని కోసం స్థానిక ప్రాంతంలో వేచి చూస్తోంది. దీన్ని గమనించిన ఆటో డ్రైవర్ నరసింహారావు ఆమె దగ్గరికి వచ్చి, మంచి పని ఇప్పిస్తానని నమ్మబలికాడు. ఆ మాటలను నమ్మిన యువతిని తన ఆటోలో ఎక్కించుకుని ఓ గుర్తుతెలియని రహస్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఆమెపై లైంగిక దాడికి (అత్యాచారానికి) పాల్పడ్డాడు. అనంతరం బాధితురాలను అక్కడే వదిలేసి పరారయ్యాడు. బాధితురాలు తేరుకుని జరిగిన విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయగా.. టౌన్ పోలీసులు వెంటనే స్పందించి కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేసిన పోలీసులు, పరారీలో ఉన్న నిందితుడు నరసింహారావు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

జనంసాక్షి

కొలనుపాక కేంద్రంగా బహుజనుల చారిత్రక మూలాలపై ప్రత్యేక పరిశోధన: తీన్మార్ మల్లన్న

మంగళహారతులతో మల్లన్నకు ఘన స్వాగతం పలికారు.

కొలనుపాక చరిత్రపై ప్రత్యేక పరిశోధన

తెలంగాణ బహుజన సంస్కృతి, చరిత్రను వెలికితీసేందుకు చారిత్రక కొలనుపాక క్షేత్రంపై ప్రత్యేక పరిశోధన చేపట్టినట్లు తీన్మార్ మల్లన్న వెల్లడించారు. డాక్టర్ పర్వతం వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పరిశోధక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒకప్పుడు ఈ ప్రాంతం ఆధ్యాత్మిక, సాంస్కృతిక, పరిపాలనా కేంద్రంగా వెలుగొందిందని, చేతివృత్తులు, శ్రామిక వర్గాలకు కొలనుపాకతో చారిత్రక అనుబంధం ఉందని పేర్కొన్నారు. గతంలో ఇక్కడ 18 నుంచి 22 కుల మఠాలు ఉండేవని, గ్రామాల్లోని బొడ్రాయి ఆచారానికి, కొలనుపాక ఆధ్యాత్మిక సంప్రదాయాలకు మధ్య ఉన్న సంబంధాన్ని శాస్త్రీయంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కొలనుపాక చుట్టూ 25 కిలోమీటర్ల పరిధిలోని చారిత్రక క్షేత్రాలు, జైన మందిరాలు, కోటిలింగాల ప్రాధాన్యాన్ని అధ్యయనం చేస్తున్నామని, పరిశోధన పూర్తయ్యాక నివేదికను అందజేస్తామని చెప్పారు.

సోమేశ్వరుడి దర్శనం.. జైన మందిర సందర్శన

పాదయాత్రలో భాగంగా కొలనుపాకలోని ప్రసిద్ధ కోటిలింగాల శ్రీ సోమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చారిత్రక కుల్పాక్జీ జైన మందిరాన్ని, ప్రభుత్వ మ్యూజియంలోని శాసనాలను పరిశోధక బృందంతో కలిసి పరిశీలించారు.

గ్రామగ్రామాన మల్లన్నకు అపూర్వ స్వాగతం

పాదయాత్రలో భాగంగా ఆలేరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన కందుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామస్థులు మల్లన్నను శాలువాతో సన్మానించారు. దిలావపూర్ గ్రామ ఉపసర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యుడు శ్రీకాంత్, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు బాలకిషన్, కాంగ్రెస్ నాయకులు మల్లన్నను కలిసి మద్దతు ప్రకటించారు. అనంతరం దిలావపూర్ పల్లె ప్రకృతి వనాన్ని ఆయన సందర్శించారు.

విద్యార్థులు, ప్రజలతో మమేకం

మోటకొండూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన మల్లన్న, విద్యార్థులతో మాట్లాడి వారి చదువులు, లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. పాదయాత్రలో వృద్ధ మహిళలు, ఓ దివ్యాంగుడు తమ సమస్యలను మల్లన్న దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వాటిని ఓపికగా విని వివరాలు తెలుసుకున్నారు. దశాబ్దాలుగా రాజకీయ అధికారంలో ఆధిపత్య వర్గాల కారణంగా బీసీలకు తగిన ప్రాతినిధ్యం దక్కలేదని, దీనిపై గ్రామస్థాయిలో గట్టిగా చర్చ జరగాలని మల్లన్న పిలుపునిచ్చారు.

ముత్తిరెడ్డిగూడెంలో ఘర్షణ - తోపులాట

పాదయాత్ర ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చేరుకోగానే చాడ గ్రామ సర్పంచ్ మల్లన్నని వెనుక నుండి హత్తుకోవడానికి వెళ్లబోగా పక్కనే ఉన్న ఉన్న గన్ మెన్ లు మల్లన్న పై దాడి చేయడానికి వచ్చాడు అనుకొని వెనక్కి నెట్టివేశారు, ఆనంతరం టీఆర్పీ కార్యకర్తలకు చాడ సర్పంచ్ వాగ్వాదం, ఘర్షణ జరిగి ఇరువురు దాడి చేసుకున్నారు. అనంతరం ముత్తిరెడ్డిగూడెం చౌరస్తా లో జరిగిన కార్నర్ మీటింగ్ లో స్వయంగా మల్లన్న చాడ సర్పంచ్ నీ స్టేజి మీదికి పిలిచి ఆయన నా క్లాస్ మెంట్ ,ఇద్దరం కలిసి ఒకే కంచంలో తిన్నాము ,కలిసి చదువుకున్నం నాపై ప్రేమతో కలవడానికి వచ్చాడని మా సిబ్బంది గుర్తించక నెట్టి వేయడం, కార్యకర్తలకు తెలియక దాడి చేయడం బాధాకరమని అన్నారు. ఆయనపై దాడి జరిగితే నాపై జరిగినట్టే అని అనడంతో ఘర్షణ వాతావరణం సద్దుమణిగింది, అనంతరం అనుకోకుండా జరిగిన తప్పిదానికి టిఆర్పి కార్యకర్తలు చాడ సర్పంచికి క్షమాపణలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.









శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ మాలధారణ మహోత్సవంలో

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చైర్మన్, ఎమ్మెల్యే బాలు నాయక్..

దాత కుటుంబానికి కృతజ్ఞతలు

దేవరకొండ, నవంబర్ 11(జనం సాక్షి): దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మాలధారణ ప్రారంభ



మహోత్సవంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయానికి విచ్చేసిన గుత్తా సుఖేందర్ రెడ్డికి ఎమ్మెల్యే బాలు నాయక్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.అదేవిధంగా ఆలయంలో అన్నప్రసాద వితరణకు అవసరమైన స్టీల్ టేబుల్స్, బెంచీలు, స్టీల్ ట్రాలీలను రూ.12,12,111 విలువతో బహుకరించిన కీర్తిశేషులు గార్లపాటి వాచస్పతి జ్ఞాపకార్థం ఆయన తల్లిదండ్రులు గార్లపాటి ఎల్లయ్య, అరుణకుమారి దాతృత్వాన్ని ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. స్వామివారి సేవలో భాగంగా అన్నప్రసాద వితరణకు అవసరమైన సామగ్రిని అందించడం అభినందనీయమన్నారు. మాలధారణ ప్రారంభ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. అయ్యప్ప స్వామి భక్తులకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నరసింహ, వద్త్యా దేవేందర్ నాయక్, నక్క వెంకటేష్, శిరందాసు కృష్ణయ్య, వాంకునావత్ బిక్కు నాయక్, కొండూరు పవన్ కుమార్, అంగిరేకుల నాగభూషణం, గడ్డం వెంకటయ్య, ఆలయ కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నేరేడుచర్ల నవంబర్ 11 (జనంసాక్షి)

రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి చెందిన సంఘటన నేరేడుచర్ల లో జరిగింది.ఎస్ఐ గోపాల్ రెడ్డి మృతిరాలి తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా పల్లెగూడెం చెందిన బొమ్మి గురువమ్మ(45)తన భర్తతో కలసి మిర్యాలగూడ నుంచి హుజూర్ నగర్ వైపు ఉదయం 10.45 నిమిషాలకు ఇరువురు మోటర్ సైకిల్ పై వెళ్తుండగా నేరేడుచర్లలో ప్రధాన కూడలి సమీపంలో ఆర్టీసీ బస్సు ఆగి ఉండగా పక్కనున్న ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ అతివేగంగా అజాగ్రత్తగా ఓవర్ టెక్ చేయబోయి మా వాహనాన్ని బలంగా ఢీకొనడంతో నా భార్య గురువవమ్మ కిందపడడంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందింది.మృతికి కారణమైన టిప్పర్ డ్రైవర్ పై ఎస్ఐ కేసు నమోదు చేస్తూ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



నల్గొండ జిల్లాలో నేడు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడి పర్యటన

సందర్శించి అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు, ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి మౌలిక వసతులపై ఆరా తీయనున్నారు. ఉదయం 9.30 గంటలకు దేవరకొండ మండలం వెంకట్ తండాకు చేరుకుని తండావాసులతో ముఖాముఖి మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకుంటారు. అనంతరం 10.15 గంటలకు బుల్లిగుట్ట తండాలో గిరిజనులతో సమావేశమవుతారు. 11 గంటలకు కాసారం గ్రామాన్ని సందర్శించి గిరిజనుల సమస్యలపై చర్చిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు కొండమల్లేపల్లి మండలం గాజీనగర్‌లో పర్యటించి గిరిజన మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటారు. 1.30 గంటలకు తిరుమలగిరి సాగర్ మండలం బుదియా బాపును సందర్శించి గిరిజనుల పూజనీయ దైవమైన బుధియా బాపును దర్శించుకుంటారు. అనంతరం పూజారులు, గిరిజన కమిటీ సభ్యులు, గిరిజన సంఘాల ప్రతినిధులతో సమావేశమవుతారు.మధ్యాహ్నం 2 గంటలకు తిరుమలగిరి సాగర్ మండలం దొక్కలబాయి తండాలో పర్యటించి దీర్ఘకాలిక రహదారి సమస్య, రోడ్డు కనెక్టివిటీ, ఇతర మౌలిక వసతులపై తండావాసులతో చర్చిస్తారు. అక్కడే గిరిజనులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయనున్నారు.సాయంత్రం 4 గంటలకు నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతి, వాటి అమలు తీరును సమీక్షించనున్నారు.

పట్టణంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

హుజూర్‌నగర్, నవంబర్ 11 (జనంసాక్షి): ఆధునిక విద్యకు ఆద్యుడు, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని హుజూర్‌నగర్ పట్టణంలో జాతీయ విద్యా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని గ్రంథాలయంలో టీపీసీసీ మాజీ జాయింట్ సెక్రటరీ ఎండి. అజీజ్ పాషా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గెల్లి రవి, గ్రంథాలయ కమిటీ చైర్మన్ బచ్చు రామారావు, మాజీ సర్పంచ్ గోట్టే రామయ్య, విజిలెన్స్ కమిటీ సభ్యులు గల్లా వెంకటేశ్వర్లు, పోతుల జ్ఞానయ్య తదితరులు ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని నమ్మి దేశ విద్యారంగానికి పటిష్టమైన పునాదులు వేసిన మహనీయుడు ఆజాద్ అని కొనియాడారు. యూజీసీ, ఐఐటీ, సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీ వంటి కీలక సంస్థల స్థాపనకు ఆయన కృషి చేశారని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు ఎస్.కె మన్సూర్ అలీ, గంజి శివ, మజీద్ భాయ్, బిక్కన్ సాబ్, ముషం సత్యనారాయణ, సైదులు నాయక్, కోలపుడి యోహాన్, కస్తాల దిల్, గొట్టిముక్కుల రాములు, ఎస్డి ఆశ్రఫ్ అలీ, శ్రీనివాస్ రెడ్డి, మేళ్లచెరువు ముక్కంటి, నాగేందర్, చింతకాయల రాము, ఎస్ రఫీ,భార్గవ్, నవీన్ వినోద్, మధు, క్రాంతి, సాయి, తదితరులు పాల్గొన్నారు.



ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేద యువకుడికి రూ. 50 వేల ఆర్థిక సాయం అందించిన ఇ.ఎల్.వి. భాస్కర్

సకాలంలో సర్జరీ విజయవంతం.. ప్రాణాలు నిలిచినందుకు భాస్కర్ అన్నకు జీవితాంతం రుణపడి ఉంటామన్న కుటుంబ సభ్యులు.



సంస్థాన్ నారాయణపురం. నవంబర్ 11.(జనంసాక్షి):

మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండలం వాయిలపల్లి గ్రామానికి చెందిన ఒక పేద కుటుంబానికి అండగా నిలిచి, ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువకుడికి ఆర్థిక సాయం అందించి ఇ.ఎల్.వి. భాస్కర్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే సంస్థన్ నారాయణపురం మండలం వాయిలపల్లి గ్రామానికి చెందిన అజయ్ అనే యువకుడు గత కొన్ని రోజులుగా తీవ్రమైన తలనొప్పితో బాధపడుతుండటంతో, అతని భార్య అక్షిత నల్గొండలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అజయ్‌ను పరీక్షించిన వైద్యులు అతని తలలో రక్తం గడ్డకట్టడం (బ్లడ్ క్లాట్) జరిగిందని, అత్యవసరంగా సర్జరీ చేయకపోతే ప్రాణాలకే ప్రమాదమని తేల్చి చెప్పారు.అంత పెద్ద మొత్తంలో డబ్బులు సర్దుబాటు కాక, భర్త ప్రాణాలను ఎలా కాపాడుకోవాలో తెలియక భార్య అక్షిత తీవ్ర ఆందోళనకు గురైంది. ఈ క్రమంలో తమకు తెలిసిన వారి ద్వారా ఇ.ఎల్.వి. భాస్కర్ అన్నను ఆశ్రయించి, తమ దీన స్థితిని వివరించారు. వారి పరిస్థితిని విన్న వెంటనే భాస్కర్ అన్న మానవత్వంతో స్పందించి, తక్షణ సహాయంగా రూ. 50,000 వేల రూపాయల నగదును ఆ కుటుంబానికి అందజేశారు.భాస్కర్ అన్న అందించిన ఆర్థిక సాయంతో అజయ్‌కు వైద్యులు సకాలంలో శస్త్రచికిత్స (సర్జరీ) చేశారు. సర్జరీ విజయవంతం కావడంతో అజయ్ ప్రాణాపాయం నుండి బయటపడి, ప్రస్తుతం సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి చేరుకున్నారు. తమ కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు దేవుడిలా అండగా నిలిచి, సకాలంలో ఆర్థిక సాయం అందించి భర్త ప్రాణాలు కాపాడిన ఇ.ఎల్.వి. భాస్కర్ అన్నకు భార్య అక్షిత మరియు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తాము జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా కృతజ్ఞతలు ప్రకటించారు.



మహిళా సంఘ భవనాలకు శంకుస్థాపన

నూతనకల్ నవంబర్ 11 (జనంసాక్షి)

నూతనకల్ మండల కేంద్రం తో పాటు ఎర్రపహాడ్, ఎడవెల్లి గ్రామాలలో మహిళా సంఘ భవనములకు బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,స్థానిక సర్పంచ్ లు గాడుదుల లింగరాజు యాదవ్, మహేశ్వరం మల్లికార్జున్, జటంగి సరిత కృష్ణ యాదవ్ పాల్గొని శంకుస్థాపన చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళల పక్షపాతి అని మహిళా సంఘ సభ్యులకు సొంతంగా భవనాలు ఉండాలని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లు నాగం సరిత సుధీర్ రెడ్డి, మంగలపల్లి నారాయణ, బొడ్డు భూలక్ష్మి,ఏఈ కళ్యాణ్, ఏపిఎం ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శులు శ్రీనాథ్, చలమయ్య,శర్మ,వార్డ్ సభ్యులు, వి బి కే లు చలిగంటి పద్మ, సత్తయ్య, అనిల్, భాగ్యలక్ష్మి, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా సబ్ జూనియర్ బాలుర కబడ్డీ జట్టు ఎంపిక

సూర్యాపేట(జనంసాక్షి):

నవంబర్ 12 నుండి 14వ తేదీ వరకు వికారాబాద్ జిల్లాలో జరుగనున్న తెలంగాణ రాష్ట్ర 36వ సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో పాల్గొనే సూర్యాపేట జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అల్లం ప్రభాకర్ రెడ్డి, నామా నరసింహారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జట్టు కెప్టెన్ గా వరుణ్, విగ్నేష్, మున్నర్, కార్తీక్, వినయ్ కుమార్, అక్షిత్, తేజ, గణేష్, రిషివర్ధన్, విగ్నేష్,వినయ్, అరవింద్, లక్ష్మీప్రసాద్, చందు,స్టాండ్ బై ప్లేయర్లుగా హరీష్, లోకేష్,కోచ్ గా నవీన్, మేనేజర్ గా ఖాజా ఎంపికైనట్లు తెలిపారు.

అన్నదానం మహోన్నతమైన పుణ్యకార్యం అమరగాని కృష్ణ



చిలుకూరు, నవంబర్ 11 (జనంసాక్షి):

మండలంలోని రామాపురం గ్రామంలో బుధవారం నియమ నిష్ఠలతో అయ్యప్ప దీక్షలో ఉన్న స్వాములతో పాటు ఇతర భక్తులకు అన్నదానం చేయడం ఎంతో గొప్ప పుణ్యకార్యమని అమరగాని కృష్ణ అన్నారు. తన నివాసంలో అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం స్వామివారికి పాలాభిషేకం ,పల్లకి సేవ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వార్థం లేని సేవాభావంతో భక్తులకు అన్నం పెట్టడం దైవసేవతో సమానమని పేర్కొన్నారు. అన్నదానం ద్వారా ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడమే కాకుండా సమాజంలో భక్తిభావం, దైవచింతన, సేవాగుణం పెంపొందుతాయని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపుతాయని, భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.



నాటుకోళ్ల ఫామ్‌పై దుండగుల పంజా: షెడ్డు ధ్వంసం!

నాయనవాణికుంటలో అర్ధరాత్రి దౌర్జన్యం.. రూ. లక్షల్లో ఆస్తి నష్టం

బాధితుడు ప్రభాకర్ రెడ్డి ఫిర్యాదుతో రంగంలోకి పెద్దవూర పోలీసులు

పెద్దవూర, నవంబర్ 11 (జనంసాక్షి)

మండల పరిధిలోని నాయనవాణికుంట గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి దారుణ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు కూన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి తన సొంత పొలంలో ఎంతో శ్రమించి నిర్మించుకున్న నాటుకోళ్ల ఫామ్ షెడ్డును గుర్తుతెలియని దుండగులు దారుణంగా ధ్వంసం చేశారు.

అర్ధరాత్రి వేళ దౌర్జన్యం:

ప్రభాకర్ రెడ్డి తన వ్యవసాయ భూమిలో ఉపాధి నిమిత్తం నాటుకోళ్ల పెంపకం చేపట్టేందుకు ఇటీవల షెడ్డును ఏర్పాటు చేసుకున్నారు. మంగళవారం రాత్రి సమయం చూసి ప్రవేశించిన గుర్తుతెలియని వ్యక్తులు షెడ్డుకు చుట్టూ అమర్చిన పీవీసీ పట్టాలను బ్లేడ్లు/కత్తులతో కట్ చేసి, షెడ్డు నిర్మాణాన్ని పూర్తిగా కూల్చివేసి అక్కడి నుంచి పరారయ్యారు.

ఉదయాన్నే వెలుగులోకి.. నిర్ఘాంతపోయిన రైతు:

బుధవారం ఉదయం ప్రభాకర్ రెడ్డి పనుల నిమిత్తం ఫామ్ వద్దకు వెళ్లి చూడగా, షెడ్డు నిర్మాణం మొత్తం ధ్వంసమై ఉండటాన్ని చూసి తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కష్టపడి నిర్మించుకున్న ఫామ్ నాశనం కావడంతో రూ. లక్షల్లో నష్టం వాటిల్లిందని బాధితుడు కన్నీరుమున్నీరయ్యారు.

కేసు నమోదు.. దర్యాప్తు ముమ్మరం:

ఈ ఘటనపై బాధితుడు వెంటనే స్థానిక పెద్దవూర పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి, సంఘటనా స్థలానికి చేరుకుని క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. పగతోనే ఈ కక్షసాధింపు చర్యకు పాల్పడ్డారా లేదా మరేదైనా కారణమా అనే కోణంలో పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. తన షెడ్డును ధ్వంసం చేసిన దుండగులను త్వరగా గుర్తించి, అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఫామ్ యజమాని ప్రభాకర్ రెడ్డి పోలీసులను వేడుకున్నారు.



5వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

కౌన్సిలర్ చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్

హాలియా జనం సాక్షి నవంబర్ 11

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు సాయి ప్రతాప్ నగర్‌లో వార్డు కౌన్సిలర్ చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్ ఆధ్వర్యంలో కోటిరెడ్డి ఇంటి సమీపం నుండి సురేందర్ మీ సేవ కేంద్రం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా మాట్లాడిన వార్డు కౌన్సిలర్ చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్ గారు, వార్డు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. వార్డులో గుంతలు లేని రహదారుల నిర్మాణంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ పనులు చేపట్టి ప్రజల ఇబ్బందులను పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.సాయి ప్రతాప్ నగర్‌లో రోడ్ల నాణ్యత మెరుగుదలతో ప్రజల రవాణా సౌకర్యం పెరగడంతో పాటు, వర్షాకాలంలో నీరు నిలిచే సమస్యలను కూడా తగ్గించడానికి ఈ పనులు దోహదపడతాయని ఆమె అన్నారు. వార్డు అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని వార్డు కౌన్సిలర్ స్పష్టం చేశారు.

అయ్యప్ప స్వామి ఆలయానికి రూ.12,12,111 విలువైన సామగ్రి బహూకరణ

దాతృత్వాన్ని చాటుకున్న గార్లపాటి ఎల్లయ్య అరుణకుమారి దంపతులు

దేవరకొండ**(జనంసాక్షి):** పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధి, భక్తుల సేవలో భాగంగా కీర్తిశేషులు గార్లపాటి వాచస్పతి జ్ఞాపకార్థం ఆయన తల్లిదండ్రులు గార్లపాటి ఎల్లయ్య, అరుణకుమారి రూ.12,12,111 విలువైన స్టీల్ టేబుల్స్, బెంచీలు, ట్రాలీలను ఆలయానికి బహూకరించి తమ ఉదారతను చాటుకున్నారు. ఆధ్యాత్మిక సేవతో పాటు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమానికి ముందుకొచ్చిన దాతృ కుటుంబాన్ని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించేందుకు అవసరమైన సామగ్రిని అందించడం గొప్ప సేవాభావానికి నిదర్శనమని కొనియాడారు. గార్లపాటి కుటుంబం చూపిన దాతృత్వం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పలువురు ప్రశంసించారు.



జనంసాక్షి

ధాన్యం కొనుగోలును పారదర్శకంగా నిర్వహించాలి

భైరవుని బండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి

శాలిగౌరారం, నవంబర్ 11(జనం సాక్షి):
ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పారదర్శకంగా నిర్వహించి రైతులకు ఇబ్బందులు ఎదురవకుండా చూడాలని డిఆర్డిఏ పీడీ శేఖర్ రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని భైరవునిబండ లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ నరిగే యాదయ్య తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం ఈ సంవత్సరం మద్దతు ధరను పెంచిందని తెలిపారు.ం గ్రేడు ధాన్యానికి క్వింటాల్ కు 2461 రూపాయలు,సాధారణ రకం ధాన్యానికి 2441 రూపాయలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని తూర్పారబట్టి తేమ శాతం 17 లోపు ఉండేలా శుభ్రం చేసి తీసుకురావాలని,టోకెన్ విధానంలో సీరియల్ క్రమాన్ని పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్



కమిటీ వైస్ చైర్మన్ వైస్ చైర్మన్ నరిగే నరసింహ గారు,ఏపీఎం శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింత ధనుంజయ,ఉప సర్పంచ్ దండ శ్రీలత కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ నరిగే శనీబయ్య,ఏపీవో జంగమ్మ,మండల సమైక్య అధ్యక్షురాలు మోదుగు అండాలు,సీసీ యశోద,శాంత,వివో ఏ శంకరయ్య, దేవస్థానం చైర్మన్ దండ యాదగిరిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు..



గీత మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

ఆత్మకూరు (ఎం) నవంబర్ (11) (జనంసాక్షి):
గీత (గౌడ) పేద మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అతికం భారతమ్మ?పాండరి గౌడ్‌ల స్మారకార్థం వారి కుమారులు డా. అతికం శ్రీనివాస్ గౌడ్, డా. అతికం గిరి గౌడ్‌ల ఆర్థిక సహకారంతో కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా, కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకుని మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. అనంతరం గుండాల మండలం అంబాల గ్రామానికి చెందిన బీసు యాదగిరి గౌడ్, వలిగొండ మండలం ఏదుముట్లబావి గ్రామానికి చెందిన మాద శ్రీరాములు గౌడ్‌లకు గీత కార్మికులుగా ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, గీత కార్మికులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా రెబ్బాస్ రాములు

రామన్నపేట, నవంబర్ 11 (జనంసాక్షి):



యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యమ కారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా కామ్రేడ్ రెబ్బాస్ రాములు నియమితులయ్యారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు. అనంతరం కామ్రేడ్ రెబ్బాస్ రాములు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నిక చేసినందుకు డాక్టర్ చీమ శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్.కె చాంద్ కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల అధ్యక్షులు నోముల శంకర్ ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య మైనార్టీసీల అధ్యక్షులు ఎండి ఇమామ్ సాబ్ ఉద్యమ నాయకులు గొలుసుల ప్రసాద్, ఆవుల నరేందర్, మద్దెగల్ల నరసింహ, కైరంకొండ సంతోష్, వంగాల యాదయ్య, గడ్డం యాదగిరి, ఏలూరు రవి, డాక్టర్ కొండా మల్లేష్, డాక్టర్ నకిరేకంటి అశోక్, స్మైలాబ్ తదితరులు పాల్గొన్నారు.

న్యూమోనియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

డాక్టర్ నరేష్ మామిడి



సూర్యాపేట (జనంసాక్షి):
న్యూమోనియా వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వెన్నెల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నరేష్ మామిడి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రపంచ న్యూమోనియా వ్యాధి దినోత్సవం సందర్భంగా గురువారం సూర్యాపేట వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో పేషెంట్లకు 50 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు.సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శీతాకాలంలో బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ వలన న్యూమోనియా వ్యాధి సంక్రమిస్తుందని, ప్రతి ఒక్కరు అప్రమత్తత కలిగి ఉండాలని తెలిపారు.ఈ వ్యాధి చిన్నపిల్లలు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులలో ఎక్కువగా విజృంభిస్తుందని అన్నారు.

మందుల వెంకన్న మృతి కుటుంబానికి తీరనిలోటు

బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు యుగేందర్

పెన్ పహాడ్, నవంబర్ 11 (జనంసాక్షి) :
మాచారం గ్రామానికి చెందిన నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ హక్కుల పరిరక్షణ సంస్థ లీగల్ అధికారి చిరకాల మిత్రులు మందుల వెంకన్న (52) మృతి చెందడం కుటుంబానికి తీరని లోటని బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు దొంగరి యుగేందర్ అన్నారు. తన విధుల్లో భాగంగా నల్లగొండకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తుండగా ఆకస్మికంగా గుండెపోటు వచ్చి బస్సులో బుధవారం మృతి చెందడంతో ఆయన స్వగృహంలో మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వెంకన్న చురుగ్గా పాల్గొన్నారని బాలల హక్కుల పరిరక్షణ కోసం ఎం వి ఎఫ్ ఫౌండేషన్ లో 20 సంవత్సరాల పాటు మండల ఇన్చార్జిగా, సామాజిక కార్యకర్తగా పని చేశారని తెలిపారు. నివాళులర్పించిన వారిలో పార్టీ సీనియర్ నాయకులు మందుల శ్రీను, ఊరు కొండ రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ భూక్య నాగు నాయక్, పల్లె సైదులు, వార్డు సభ్యులు చిత్రం సురేందర్, ఎయిడ్ మొబిలైజేషన్ జిల్లా ఇన్చార్జ్ ఒగ్గు సోమన్న, పిండిపోలు సుదర్శన్,రణపంగ రమణయ్య, మామిడి శ్రీరాములు,మామిడి పాండు,మాతంగి వెంకన్న,సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.





ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా

❑ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్ నవంబర్ 11 (జనంసాక్షి)
పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలు ఆర్థిక భారంగా మారకూడదనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తోందని పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండలంలోని మార్కెట్ యార్డులో బుధవారం నిర్వహించిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆర్థికంగా అండగా నిలవడంతోపాటు, వారి కుటుంబాల్లో వివాహ వేడుకలు సంతోషంగా జరిగేలా ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా ప్రజాప్రతిని ధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు, మండల అధ్యక్షుడు పి. సుధాకర్ రెడ్డి, జిల్లా, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేసిన తుంబూరి దయాకర్ రెడ్డి

తిరుమలాయపాలెం నవంబరు 11(జనంసాక్షి)
తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో రెండో విడత మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ భూమి పూజ కార్యక్రమం బుధవారం నాడు మంత్రి పొంగులేటి క్యాంప్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇచ్చిన ఇల్లు నిర్మాణం త్వరగా పూర్తి చేసుకునే బాధ్యత మీది అంతే త్వరగా బిల్లులు మంజూరి చేయించే బాధ్యత మాదని ఆయన హామీ ఇచ్చారు. గ్రామంలో అభివృద్ధి, ఇంకా జరగవలసిన అభివృద్ధి పనుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొప్పుల అశోక్ జల్లెపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్లకిరణ్ కుమార్,సర్పంచులు అన్నపర్తి రవి, చీమ్ల నాయక్, రమేష్, తదితర కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణం
జల్లేపల్లి గ్రామంలో గాదరి వెంకన్న,లత మొదటి విడత ఇందిరమ్మ ఇంటి స్లాబు నిర్మాణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్ల కిరణ్ కుమార్ మాట్లాడుతూ మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు 20 కాగా అందులో చివరి స్లాబ్ నిర్మాణం ఇదేనని ఆయన వివరించారు. దీనితో మొదటి విడతలో మంజూరైన 20 కి 20 పూర్తయినట్లు ఆయన తెలిపారు. రెండో విడతలో మంజూరైన ఇండ్లు కూడా అత్యంత వేగంగా నిర్మాణం చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్ల కిరణ్ కుమార్, గ్రామ సర్పంచ్ అనపర్తి రవి, పంచాయతీ వార్డు మెంబర్లు తేజావత్తు ఉపేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వీరన్న, రమేష్, వేణు, అరవిందు, వెంకటేశ్వర్లు, రామారావు, చిన్నారి, వెంకన్న, లత, మనీ, దుర్గ, రాంబాయి, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎస్ ఉద్యోగుల సామూహిక సెలవు,ధర్మ దీక్ష ను విజయవంతం చేయండి

○నవంబర్ 17 న సిపిఎస్ ఉద్యోగుల సామూహిక సెలవు, కలెక్టరేట్ ప్రాంగణం లో ధర్మ దీక్ష

○తుక్కాని శ్రీనివాసరెడ్డి ,భద్రాద్రి జిల్లా సిపిఎస్ యూనియన్ అధ్యక్షుడు

కొత్తగూడెం క్రైమ్, నవంబర్11 (జనంసాక్షి):
సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ మ్యానిఫెస్టో రోజు అయినటువంటి నవంబర్ 17 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 2.6 లక్షల సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా సామూహికంగా సెలవు పెట్టి కలెక్టరేట్ ధర్నా చౌక్ ప్రాంగణం లో ఒక్క రోజు ధర్మ దీక్ష చేస్తున్నట్టు సిపిఎస్ యూనియన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.నవంబర్ 17న భద్రాద్రి జిల్లాలోని సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ ఒక రోజు సెలవు పెట్టి కొత్తగూడెం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ధర్నా చౌక్ దగ్గరికి వచ్చి ధర్మదీక్షలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులను కలిసి మద్దతు కోరుతున్నట్లు తెలియజేశారు..



ప్రధాన డిమాండ్లు
కాంగ్రెస్ ప్రభుత్వం సాధారణ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీ ప్రకారం వెంటనే సిపిఎస్ రద్దు చేయాలి.జేఏసీ నాయకులకు ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రాతపూర్వకంగా ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే సిపిఎస్ రద్దు కోసం కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీలో సిపిఎస్ సంఘానికి ప్రాతినిధ్యం కల్పించాలి. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం లో రిటైర్ అయినటువంటి సిపిఎస్ ఉద్యోగులకు కూడా ట్రీట్మెంట్ అవకాశం కల్పించాలి, హెల్త్ స్కీం ట్రస్ట్ బోర్డులో సిపిఎస్ సంఘానికి ప్రాతినిధ్యం కల్పించాలి .సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఉన్నటువంటి కరువు భత్యం బకాయిలను ఒకేసారి నగదు రూపంలో రూపంలో చెల్లించాలి.రాబోయే రోజుల్లో ఇచ్చేటువంటి పి ఆర్ సి, డి ఎ బకాయిలను కూడా నగదు రూపంలో సిపిఎస్ ఉద్యోగులకు ఒకేసారి చెల్లించాలి..



టీఎస్ సిపిఎస్ ఈ యు భద్రాద్రి ఆధ్వర్యంలో జరిగే సామూహిక సెలవు, ఒక్కరోజు ధర్మ దీక్ష కార్యక్రమానికి వివిధ సంఘాల నాయకులను ఆహ్వానించే కార్యక్రమంలో టీఎస్ సిపిఎస్ ఈ యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఉపాధ్యక్షుడు రామకృష్ణ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ గారు మరియు ఇతర సీపీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు..



అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూత

వైద్య చికిత్స కోసం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేత

భద్రాచలం నవంబర్ 11 (జనంసాక్షి)
అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద మహిళకు వసుధ ఫౌండేషన్ అండగా నిలిచింది. ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకుంది. భద్రాచలం పట్టణానికి చెందిన ఓ నిరుపేద మహిళ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఆమె చికిత్సకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ భర్త మాడుగుల సత్యనారాయణ వసుధ ఫౌండేషన్‌ను ఆశ్రయించారు. దీనిపై స్పందించిన ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజుకు సూచించారు. ఈ మేరకు బుధవారం భద్రాచలం డీఎస్పీ ఎం.అరుణ్ కుమార్ చేతుల మీదుగా రూ.10 వేల చెక్కును మహిళ భర్త మాడుగుల సత్య నారాయణకు అందజేశారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన వసుధ ఫౌండేషన్ సేవలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సీఐ సర్ల రాజు, ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణమే పిఆర్సి అమలు చేయాలి

ఎర్రుపాలెం, నవంబర్ 11 (జనంసాక్షి):
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణమే పిఆర్సి అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని టి ఎస్ యు టి ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. స్థానిక పెన్షనర్ భవన్ నందు జరిగిన టీఎస్ యుటిఎఫ్13వ ఎర్రుపాలెం మండల మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సి ఇవ్వకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉపాధ్యాయ, ఉద్యోగ పెన్షనర్లు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని, వారి అసంతృప్తి తొలగాలంటే పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని కోరారు. అదేవిధంగా ఉద్యోగుల న్యాయమైన పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ అధ్యక్షునిగా కంచెల శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శిగా నండ్రు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా టి రత్తమ్మ ఎన్ సైదారావు, కోశాధికారిగా సుధాకర్, కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ముఖ్య నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

సూర్యాపేట (జనంసాక్షి):
ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సిద్ధార్థ నేచర్ క్యూర్, వెల్‌నెస్ ఆక్యుపంక్చర్, ఆయుర్వేదిక్ హాస్పిటల్‌ను డాక్టర్ వీరస్వామితో కలిసి ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు తగిన వైద్యుల సలహాలు తీసుకోవాలని అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ముందుకొచ్చిన ఆసుపత్రి నిర్వాహకులను అభినందించారు. ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గండూరి రమేష్, చింతలపాటి చిన్న శ్రీరాములు, కొత్తపల్లి రేణుక, శివకుమార్, వెంకన్న, వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ తహసీల్దార్‌గా బాశెట్టి హరిప్రసాద్ బాధ్యతల స్వీకరణ



హుజూర్‌నగర్, నవంబర్ 11 (జనంసాక్షి): హుజూర్‌నగర్ తహసీల్దార్ (ఎఫ్ఏసీ)గా బాశెట్టి హరిప్రసాద్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు సూర్యాపేట ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ (డీఏఓ)గా విధులు నిర్వర్తించిన ఆయన, ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా హుజూర్‌నగర్ తహసీల్దార్‌గా నియమితులయ్యారు.
బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందిస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, పలువురు అధికారులు నూతన తహసీల్దార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

మండల స్థాయి సమీక్షా సమావేశంలో
అధికారుల పనితీరుపై ఎంపీడీవో అసంతృప్తి

45 రోజుల పనితీరు, భవిష్యత్ కార్యాచరణ వివరించని అధికారులపై ఆగ్రహం

విధులకు గైర్హాజరైన వారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం: ఎంపీడీవో సిలార్ సాహెబ్

తిరుమలాయపాలెం, నవంబర్ 11 (జనంసాక్షి):
మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో సిలార్ సాహెబ్ సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి సమీక్షా సమావేశంలో ప్రత్యేక అధికారి, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.సమావేశానికి ముందు జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్‌తో పాటు అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నిర్వహించిన సమీక్షలో మండల పరిధిలో చేపట్టిన జలసిరి కార్యక్రమం పురోగతి, గ్రామపంచాయతీల సొంత వనరుల ఆదాయం పెంపు, వీధి కుక్కల సమస్య నివారణ, వీధి దీపాల నిర్వహణ తదితర కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆయా శాఖల పరిధిలో చేపట్టిన పనుల పురోగతిని సమీక్షిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

అధికారుల పనితీరుపై అసంతృప్తి..
సమావేశం లో కొందరు అధికారులు గత 45 రోజులుగా తమ శాఖల పరిధిలో చేపట్టిన పనుల వివరాలు, సాధించిన పురోగతి, రాబోయే రోజుల్లో అమలు చేయనున్న కార్యాచరణ ప్రణాళికను వివరించకపోవడం పై అసంతృప్తి వ్యక్తమైంది. మరికొందరు అధికారులు సమావేశానికి హాజరై సంతకాలు చేసి వెళ్లిపోవడంపై ఎంపీడీవో అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది.ప్రభుత్వ సమావేశాలకు అధికారులు తప్పనిసరిగా హాజరై, తమ శాఖల పనితీరుపై పూర్తి వివరాలతో నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, సమావేశాలకు గైర్హాజరు కావడం వంటి చర్యలను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సమావేశానికి హాజరుకాని అధికారుల వివరాలను జిల్లా కలెక్టర్‌కు నివేదించి, వారిపై తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ స్పష్టం చేశారు. ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో జాప్యం చేయకుండా, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ సమావేశంలో ఏఓ సీతారాం రెడ్డి, సూపరింటెండెంట్ అలివేలు మంగావతి, ఎంపీఓ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మీరా, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పీటీవీజీ గ్రామాల్లో ఉపాధి హామీ పనుల లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి

❑ ఇంకుడు గుంతలు, బోరుబావుల రీఛార్జ్, వ్యవసాయ కుంటల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

భద్రాచలం నవంబర్ 11 (జనంసాక్షి)

ఏజెన్సీ ప్రాంతంలోని పీటీవీజీ గ్రామాల్లో వి.బి.జి. రామ్‌జీ పథకం కింద చేపట్టాల్సిన ఉపాధి హామీ పనులను నిర్దేశించిన లక్ష్యాల మేరకు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఆదేశాల మేరకు పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. బుధవారం రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, ఐటీడీఏ పీవోలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వి.బి.జి. రామ్‌జీ పథకం పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్దేశించిన పనుల లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.



అనంతరం ఐటీడీఏ పీవో బి.రాహుల్ సూచనల మేరకు డేవిడ్ రాజ్ మాట్లాడుతూ పీటీవీజీ గ్రామాల్లో ఇంటింటికీ ఇంకుడు గుంతల నిర్మాణం, బోరుబావుల రీఛార్జ్ పనులు, వ్యవసాయ కుంటల ఏర్పాటు వంటి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రతి ఎంపీడీవో తమ పరిధిలోని గ్రామాల్లో పనుల అమలుకు సమగ్ర ప్రణాళిక రూపొందించుకుని లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. పనుల అమలులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఇంకుడు గుంతల నిర్మాణాలకు ప్రభుత్వం వద్ద అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, పనులు పూర్తయిన 15 రోజుల్లోగా నిధులు విడుదలయ్యే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి నిధుల గురించి ఆందోళన చెందకుండా పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు సమన్వయంతో వ్యవహరిస్తూ గ్రామాల్లో పనులు చేపట్టాలని డేవిడ్ రాజ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఎస్‌పీ ప్రభాకర్‌రావు, బీఆర్ఎల్‌జీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

భూగర్భ జలాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి : ఎంపీడీఓ రాజేశ్వరి

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 11 జనంసాక్షి

ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గిపోయే అవకాశం ఉన్నందున నీటి నిల్వలను పెంచేందుకు ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ఎంపీడీఓ రాజేశ్వరి సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా నీటిని పొదుపు చేస్తూ, భూగర్భ జలాల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గుంపెన గ్రామ పంచాయతీలో పలు నివాస గృహాల వద్ద నిర్మిస్తున్న ఇంకుడు గుంతల పనులను ఎంపీడీఓ రాజేశ్వరి పరిశీలించారు. అనంతరం గ్రామ సంఘం (వీఓ) భవన నిర్మాణ పనులను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం వల్ల ఇంట్లో వినియోగించిన నీరు వృథాగా బయటకు వెళ్లకుండా భూమిలోకి ఇంకుతుందని తెలిపారు. దీనివల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు భూగర్భ జలాల మట్టం పెరగడానికి దోహదపడుతుందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉన్నందున నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శాంతి, ఏపీవో ప్రమీల, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు

నిర్వహించిన బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్

బోనకల్ ,నవంబర్ 11 (జనంసాక్షి):





బోనకల్‌స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి లింగనేని నళిని శ్రీ అధ్యక్షతన కళలశాల సిబ్బంది మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నళిని శ్రీ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ విద్యా రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయులని కొనియాడారు. స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యావ్యవస్థ పటిష్టతకు పునాదులు వేశారని తెలిపారు. విద్య అనేది కేవలం ఉద్యోగ సాధనకే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, సమాజ అభివృద్ధికి, దేశ పురోగతికి దోహదపడే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీయన్ ఎ.మోహన్, అధ్యాపకులు జోనతాన్ బాబు, లక్ష్మీకాంతం , పద్మావతి , రామకృష్ణ , రమేష్ , రాజేంద్ర , ప్రియ కుమార్ రెడ్డి , మురళీకృష్ణ , యశోద , శాంతి ప్రియ , యు డి సి మదర్ సాహెబ్ , జశ్వంత్ , బుజ్జమ్మ , అరుణ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు .



పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో శంభుప్రసాద్

బూర్గంపహాడ్ నవంబర్ 11 (జనంసాక్షి)

పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం తో పాటు విద్యార్థులందరూ ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. శంభుప్రసాద్ సూచించారు. బుధవారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులు, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు, హాజరు శాతంపై దృష్టి సారించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులకు మెరుగైన బోధన అందించి, వారంతా ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా బోధన సాగించాలని తెలిపారు. పాఠశాల నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి యదు సింహరాజు, ప్రధానోపాధ్యాయురాలు ఎస్. రవిలాదేవి, ఉపాధ్యాయులు శంకర్, లలిత, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి ఎద్దడి తలెత్తకుండా సమీక్ష

టేకులపల్లి, నవంబర్ 11(జనంసాక్షి):

ఎల్-నినో ప్రభావం కారణంగా రానున్న వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టే ఉద్దేశ్యంతో సమీక్షా సమావేశం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కె శ్రీదేవి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో వేసవి కాలంలో నిరంతర తాగునీటి సరఫరా,నీటి వనరుల సంరక్షణ, పైప్‌లైన్ లీకేజీల నివారణ, ఓహెచ్ఎస్ఆర్ ల మరమ్మతులు, క్లోరినేషన్, తాగునీటి నాణ్యత పరీక్షలు తదితర అంశాలపై చర్చించి, అవసరమైన ముందస్తు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాల ని గ్రామపంచాయతీ సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శులుకు వివరించారు. ఎక్కడ తాగునిరు ఎద్దడి లేకుండా చూడాలని, అన్ని హ్యాభిటేషనులు తనిఖీ చేయాలని వివరించారు. అదే విదంగా జలసిరి ప్రోగ్రాం గురించి వివరించారు.ఈ కార్యక్ర మంలో ఆర్డబ్ల్యూఎస్ డి ఈ, గ్రిడ్ ఏఈ, మండలం లోని 36 గ్రామపంచాయతీల సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, వీబీజీ రామ్ జీ సిబ్బంది పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఆర్‌జేసీ కృష్ణ ఏకగ్రీవ ఎన్నిక

ఖమ్మం, (జనంసాక్షి) :

తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా ఆర్‌జేసీ కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహంలో నిర్వహించిన సమావేశంలో హాస్టల్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కనకం జనార్దన్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, మున్నూరుకాపు సంఘ సభ్యులు ఆర్‌జేసీ కృష్ణ పేరును అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆర్‌జేసీ కృష్ణ మాట్లాడుతూ మున్నూరు కాపు కుటుంబాలు సామాజిక, ఆర్థిక, విద్యా, వైద్య రంగాల్లో వెనుకబడి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత 11 ఏళ్లుగా సంఘ నాయకత్వం ఆశించిన స్థాయిలో కుల కుటుంబాల అభివృద్ధికి కృషి చేయలేదని విమర్శించారు. తమ సంఘం వెనుకబడిన మున్నూరుకాపు కుటుంబాల అభ్యున్నతికి అన్ని రంగాల్లో కృషి చేస్తుందని, వారి ప్రగతే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు . సంఘ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ లక్కినేని రఘు మాట్లాడుతూ జిల్లా నుంచి ఇప్పటివరకు మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన వారు ఎమ్మెల్యేలు, ఇతర కీలక చైర్మన్ పదవుల్లో ప్రాతినిధ్యం పొందక పోవడం విచారకరమన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి బచ్చు విజయ్ కుమార్ మాట్లాడుతూ గత సంఘం వనభోజనాలకే పరిమిత మైందని, ఫంక్షన్ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయిందని, విద్యార్థు ల అవసరాలకు అనుగుణంగా వసతి గృహ విస్తరణపై దృష్టి సారించక పోవడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో ట్రెజరర్ పిన్ని కోటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు , పట్టణ కమిటీ అధ్యక్షుడు కనకం భద్రయ్య , పట్టణం సెక్రెటరీ ఎర్ర జ్ఞానేశ్, యూత్ అధ్యక్షుడు మాటేటి కిరణ్ , కమిటీ సభ్యులు కోయిల వీరభద్రం , కుమ్మరికుంట్ల సత్య నారాయణ , కనకారావు , గుండెపునేని రాజా , డాక్టర్ లక్ష్మి , రాధిక , ఊర్మిళతో పాటు మున్నూరుకాపు జేఏసీ నాయకులు , బచ్చు మధు , మాడూరి సైదారావు , ఎర్ర అప్పారావు , మాటేటి రవి , రాపర్తి రాజా , నరాల నరేష్ తదితరులు పాల్గొన్నారు .





భద్రాద్రి హరిహర క్షేత్రానికి అయ్యప్ప భక్తుల పోటెత్తిన రద్దీ

○ ఒకేరోజు 2 వేల మందికి పైగా మాలధారణ..
○ 3 వేల మందికి అన్నదానం..

భద్రాచలం నవంబర్ 11 (జనంసాక్షి)

కార్తీక మాసం ప్రారంభం కావడంతో భద్రాచలంలోని భద్రాద్రి హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. బుధవారం తెల్లవారుజాము నుంచే ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అయ్యప్ప దీక్షాపరులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఒక్కరోజే సుమారు 2 వేల మందికి పైగా భక్తులు అయ్యప్ప మాలధారణ చేసి దీక్ష స్వీకరించారు.ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు అనంతరం అయ్యప్ప స్వామి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి గురుస్వాముల చేతుల మీదుగా మాలధారణ చేశారు. అయ్యప్ప శరణుఘోషతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో దీక్షాపరులు సౌకర్యవంతంగా మాలధారణ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 3 వేల మందికి పైగా భక్తులు భోజనాలు చేశారు. భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దర్శనానికి వచ్చే అయ్యప్ప దీక్షాపరులు సైతం భద్రాద్రి హరిహర క్షేత్రాన్ని సందర్శించి అయ్యప్ప స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కుంటున్నారు. కార్తీక మాసం కావడంతో రానున్న రోజుల్లో అయ్యప్ప భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని ఆలయ వర్గాలు భావిస్తున్నాయి.



క్రీడల్లో విద్యార్థులు గెలు ఓటములను
సమానంగా స్వీకరించాలి

ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి

పెనుబల్లి, నవంబర్ 11(జనంసాక్షి)

విద్యార్థులు క్రీడా విభాగంలో గెలుపు ఓవటములు సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి విద్యార్థులకు సూచించారు.బుదవారం పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామంలోని ఎం జే పీ టీ.బీ సీ డబ్ల్యు ఆర్ ఎస్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడలు, ఆటల పోటీలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎం ఎల్ ఏ రాగమయి, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ రాగమయి దయానంద్ క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వివిధ క్రీడల్లో పాల్గొంటున్న విద్యార్థులను అభినందించి, ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు ఎంతో కీలకమని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుప్పెనకుంట్ల గ్రామనాయకులు,తదితరులు పాల్గొన్నారు.

బస్సు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



ఎర్రుపాలెం, నవంబర్ 11 (జనంసాక్షి):

మండల కేంద్రంలో మంగళవారం రాత్రి జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడిన గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు. మంగళవారం రాత్రి ఎరుపాలెం వైన్ షాప్ ముందర విజయవాడ నుండి భీమవరం గ్రామం వెళుతున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సు రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొనటం వలన సదర వ్యక్తికి రక్తపు గాయాలయ్యాయి. సదర వ్యక్తిని 108 వాహనంలో మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయిస్తుండగా చికిత్స పొందుతూ రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో చనిపోయినాడు.ఎస్సై తెలిపిన వివరాలుఇట్టి గుర్తుతెలియని వ్యక్తి వయసు సుమారు 50 నుండి 60 మధ్య సంవత్సరాలు కలిగి ఉన్నాడు.మరియు చామన చాయ రంగు కలిగి మృతుని శరీరంపై నలుపు రంగు నిండు చేతులు చొక్కా నలుపు రంగు పాయింట్ కలిగి కొద్దిగా బట్టతల కలిగి నలుపు తెలుపు వెంట్రుకలు కలిగి గడ్డం మాసిపోయి ఉన్నది. మృతుని శరీరంపై కుడిచేతి భుజం పైన మరియు కుడి మోకాల పైన పుట్టుమచ్చలు కలవు.మృతిని చాతి భాగంలో గతంలో ఆపరేషన్ జరిగిన మానిన గాయాలు కలవు.ఇట్టి గుర్తుతెలియని పురుషుని యొక్క మృతదేహంను గుర్తించిన ఎడల ఎర్రిపాలెం ఎస్సై గారి సెల్ నెంబర్ 8712659164, ఎరుపాలెం పోలీస్ స్టేషన్ నెంబర్ 8712659165 సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు



బేకులపల్లి, నవంబర్ 11 (జనంసాక్షి): రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం బేకులపల్లి మండలంలో జరిగింది. మండలంలోని రావులపాడు గ్రామానికి చెందిన కంగల రాజేష్ అనే యువకుడు బైక్ పై బేకులపల్లి కి వెళ్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న లారీ బేకులపల్లి మండలం కేసీఆర్ కాలనీ దగ్గర ఢీ కొట్టడంతో రాజేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఎడమ చేతి మణికట్టు, ఎడమ కాలు తొడ భాగంలో విరిగింది. 108కు సమాచారం అందడంతో హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఈఎంటి సునీత, పైలెట్ కత్తుల వెంకటరామారావు ప్రథమ చికిత్స అందిస్తూ కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బేకులపల్లి ఎస్సై తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జల్లేపల్లిలో కల్వరి స్వరం చర్చి ప్రారంభించిన తంబూరి దయాకర్ రెడ్డి

తిరుమలాయపాలెం నవంబరు 11 (జనంసాక్షి)

తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో బుధవారం నాడు నూతనంగా నిర్మించిన కల్వరి స్వరం మినిస్ట్రీస్ వారి మందిర ప్రతిష్ట ఆరాధన కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి హాజరైనారు. ఆయనను మందిర బాధ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పూల బొకేలు అందించి శాలువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన రిబ్బన్ కట్ చేసి మందిర ప్రాంగణాన్ని ప్రారంభించారు. అక్కడికి విచ్చేసిన ప్రముఖ పాస్టర్లు గ్రామాభివృద్ధి గురించి, మరియు ప్రజలందరి ఆయురారోగ్యాలు, అభివృద్ధి గురించి వారు ప్రభువైన యేసు నామమున ప్రార్థనలు చేశారు. తదనంతరం దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ఒక్క మందిరాన్ని ప్రారంభించటం నాకు ఎంతగానో సంతోషంగా ఉందని, చర్చి స్థలదాత పొట్ల రమేష్ ని ఆయన శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మందిర వ్యవస్థాపకులు పాస్టరమ్మ వసంతమ్మ మాట్లాడుతూ ఇంత పెద్ద మందిరాన్ని నిర్మించటానికి ఎంతో శ్రమ పడ్డానని దీనంతటికీ కూడా ఆ ప్రభువే నా వెంట ఉండి ఈ మందిర నిర్మాణంలో నాకు అనేక రకాలుగా సహాయం చేసే విధంగా తోడ్పాటు అందించారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంబూరు దయాకర్ రెడ్డి తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల అశోక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్ల కిరణ్ కుమార్, పాస్టర్లు రమేష్, జాన్,వసంతమ్మ, జయప్రకాష్, కళ్యాణి, సుదర్శనం, యం కిరణ్ కుమార్, బ్రదర్ జాన్ కొలవెంటి, స్థానిక సర్పంచులు చీమల నాయక్, రమేష్, రవి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రమేష్,ఉపేందర్, రాములు, వీరన్న, నరసయ్య, యుగంధర్, నాగేందర్, వేణు, సంఘస్తులు పద్మ, శైలజ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



జీసీసీ లావాదేవీల రికార్డులపై అధికారుల తనిఖీలు

భద్రాచలం నవంబర్ 11 (జనంసాక్షి)

గిరిజన సహకార సంస్థ (జీసీసీ) పరిధిలోని డీఆర్ డిపోలు, జీసీసీ కార్యాలయం ద్వారా నిర్వహిస్తున్న నిత్యావసర సరుకుల కొనుగోళ్లు, అమ్మకాలకు సంబంధించిన లెక్కలు, రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఆదేశాల మేరకు బుధవారం సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్ తన ఛాంబర్‌లో ఈ తనిఖీలు చేపట్టారు. గత ఏడాది కాలంగా జీసీసీ ద్వారా నిర్వహించిన నిత్యావసర సరుకుల కొనుగోళ్లు, విక్రయాలు, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని విద్యాసంస్థలకు సరఫరా చేసిన సరుకుల వివరాలను పరిశీలించారు. పెట్రోల్ బంకుల నిర్వహణకు సంబంధించిన రికార్డులను సైతం నెలవారీగా తనిఖీ చేశారు. రసీదులు, బిల్లుల ఆధారంగా రిజిస్టర్లలో నమోదైన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అన్ని లావాదేవీలకు సంబంధించిన రికార్డులను పూర్తిస్థాయిలో తనిఖీ చేసిన అనంతరం నివేదికను ఐటీడీఏ పీవోకు అందజేయనున్నట్లు డేవిడ్ రాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జీసీసీ మేనేజర్ సమ్మయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కోడిషలగూడెంలో పోలీసుల కార్డాన్ అండ్ సెర్చ్

❑52 ఇళ్లు,38 వాహనాల తనిఖీ ❑ గంజాయి,సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన

దమ్మపేట నవంబర్ 11 (జనంసాక్షి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, పాల్వంచ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ సూచనలతో బుధవారం తెల్లవారుజామున దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అంకంపాలెం పంచాయతీ, కోడిషలగూడెం గ్రామంలో పోలీసులు విస్తృతంగా 'కార్డాన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ నిర్వహించారు. అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మొత్తం 52 ఇళ్లను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.అలాగే సరైన పత్రాలు లేని వాహనాలపై దృష్టి సారించి 33 ద్విచక్ర వాహనాలు,4 ప్యాసింజర్ ఆటోలు,1 ట్రాక్టర్ పత్రాలను పరిశీలించారు.నిబంధనలు ఉల్లంఘించిన 4 ద్విచక్ర వాహనాలకు జరిమానాలు విధించారు.



అనంతరం అశ్వారావుపేట సి.ఐ గ్రామస్తులతో సమావేశమై పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, ముఖ్యంగా గంజాయి సేవించడం,అక్రమ రవాణా వల్ల కలిగే అనర్థాలను వివరించారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. దీనితో పాటు రోడ్డు భద్రతా నియమాలు పాటించడం,పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటం వంటి అంశాలపై ప్రజలకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట, అశ్వారావుపేట ఎస్సైలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మురాసు తుఫాన్ ప్రభావంతో
పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి
మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



కల్లూరు నవంబర్ 11(జనంసాక్షి)
కల్లూరు మండలంలోని లింగాల, పాత ఎర్రబోయినపల్లి, కొత్త ఎర్రబోయినపల్లి, చంద్రుపట్ల గ్రామాల్లో మురాసు తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రైతులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే పంట నష్టం సర్వే చేపట్టి, నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలని డిమాండ్ చేశారు.తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు పంట నష్టపరిహారం విషయంలో ప్రస్తుతం ఉన్న నిబంధనలను సడలించి, నష్టపోయిన రైతులందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.రైతులను ఆదుకోవడం లో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా, తక్షణమే నష్టపరిహారం అందించి రైతులకు అండగా నిలవాలని సండ్ర వెంకట వీరయ్య కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు కట్టా అజయ్ కుమార్, లక్కినేని రఘు, ఎర్రబోయినపల్లి సర్పంచ్ పొట్రు శ్రీనివాసరావు, చంద్రుపట్ల సర్పంచ్ కాటమనేని విజయలక్ష్మి వెంకటేశ్వరరావు, కల్లూరు మున్సిపాలిటీ 18 వ వార్డు కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు వల్లభనేని రవి, పుసులూరు శ్రీనివాసరావు, దేవరపల్లి భాస్కరరావు, పలువురు బి ఆర్ ఎస్ కార్యకర్తలు , రైతులు పాల్గొన్నారు.



కేఓసీలో బొగ్గు లోడింగ్ కి పోకుండా ఆగిన టిప్పర్లు
రోడ్డు మరమ్మత్తులు చేసేదాకా టిప్పర్లు నడపం:టియుసిఐ

టేకులపల్లి, నవంబర్ 11(జనంసాక్షి):
రోడ్డు మరమ్మతులు చేపట్టేంతవరకు లారీ టిప్పర్లను రోడ్ ఎక్కించేది లేదని టి యు సి ఐ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ రామ్ సింగ్ హెచ్చరించారు. దారపాడు ఓసి బొగ్గు లోడింగ్ పాయింట్ లో, రోడ్డు మరమ్మత్తులు చెయ్యా లని అనేకసార్లు సింగరేణి అధికారుల దృష్టికి తీసుకు పోయిన పట్టించుకోకపోవడంతో బుధవారం డ్రైవర్లు రోడ్లు బాగు చేసే వరకు లారీలు బొగ్గు లోడింగ్ కి పెట్టేది లేదని మొండికేయడంతో లారీలు నిలిచిపోయా యని వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి ఇప్పుడు ఓనర్ల మధ్య డ్రైవర్లు నలిగిపోతున్నారని లోడింగ్ పెడితే ఆ గుంటలలో మెన్ల ఇరుగుతున్నాయని, లారీ ఓనర్ నాకేం సంబంధం డ్రైవర్ పెట్టుకోమని ఓనర్లు అనడంతో డ్రైవర్లు లోడింగ్ కు పెట్టకుండా మొండి కేశారని, ఆ గుంతల రోడ్లలో డ్రైవర్లు లారీలు నడిపి కొత్తగూడెం హాస్పటల్లో నడుము నొప్పికి వైద్యం చేయించు కుంటున్నారని అన్నారు. టిప్పర్లు లోడింగ్ పోకపోవడంతో స్వయాన జిఎం వీసం కృష్ణగ్యారేజ్ దగ్గరికి వచ్చి యూనియన్ నాయకులతో డ్రైవర్లతో చర్చించి, రోడ్డు మరమ్మతు టెండర్ కాంట్రాక్టర్ కు ఇచ్చామని రేపటినుండి పనులు మొదలుపెడతాడని, లారీలు నడపాలని కోరారు. జిఎం హామీ మేరకు ఒక ఐదు లారీలు లోడింగ్ పంపడం జరిగిందని, రేపు రోడ్డుకి మరమ్మత్తులుజరగకపోతే పూర్తిగా బంద్ చేస్తామని డ్రైవర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి మోటార్ బ్రాంచ్ కార్యదర్శి గూగులోత్ మదర్, ఏ మధు, ఎస్ శ్రావణ్, డి ప్రవీణ్,అశోక్ కుమార్, ఎస్ కిషోర్,గని, ఈసం చంటి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా వక్తృత్వ పోటీలు

చంద్రుగొండ, నవంబర్ 11 (జనంసాక్షి):
జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వక్తృత్వ పోటీలు నిర్వహించారు. చంద్రుగొండ యూత్ ఆధ్వర్యంలో జూనియర్, సీనియర్ విభాగాలుగా నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు షీల్డులు, పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ విజయకుమారి, ప్రధానోపాధ్యాయులు వై. ఉప్పల్ రెడ్డి, ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి సురేష్, ఎస్కే ఇమ్రాన్ పాషా, ఎండి ఖాజా హుస్సేన్ , ఎండీ షబ్బీర్, ఎండీ సాబీర్, ఎండీ నయీం, ఎస్కే వసీం పాషా తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు.



ఖమ్మంలో టీఆర్పీ టౌన్ కమిటీ నియామకం
నవంబర్ 19న బీసీ రాజ్యాధికార పాదయాత్రను విజయవంతం చేయాలి: దామాల సత్యం

ఖమ్మం, నవంబర్ 11 (జనంసాక్షి):
తెలంగాణలో బీసీల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు దామాల సత్యం పిలుపునిచ్చారు. పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా బుధవారం ఖమ్మం నగరంలో టీఆర్పీ టౌన్ కమిటీని ప్రకటించి, నూతన బాధ్యులకు నియామక పత్రాలు, పార్టీ కండువాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి దామాల సత్యంతో పాటు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు తేలపుట్ట జగపతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శిగా కేతవరపు లెనిన్, టౌన్ కార్యదర్శులుగా తాడిశెట్టి ఉపేందర్, దేవరకొండ రామారావు ఎన్నికయ్యారు. విద్యార్థి విభాగం బాధ్యతలను బొమ్మిడి శాంతన్, అదురి అజయ్‌లకు అప్పగించడంతో పాటు పలువురికి వివిధ హోదాల్లో బాధ్యతలు కేటాయించారు. ఈ సందర్భంగా దామాల సత్యం మాట్లాడుతూ.. టీఆర్పీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సెప్టెంబర్ 17న గోల్కొండ కోట నుంచి ప్రారంభించిన 'బీసీ రాజ్యాధికార యాత్ర' ప్రస్తుతం నల్గొండ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోందన్నారు. ఈ పాదయాత్ర నవంబర్ 19న ఖమ్మం జిల్లాలో ప్రవేశించనున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు, యువత, విద్యార్థులు, ప్రజాసంఘాలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. జనాభా ప్రాతిపదికన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక వాటా దక్కాలంటే ఐక్య ఉద్యమాలే మార్గమని స్పష్టం చేశారు. తీన్మార్ మల్లన్న ఆశయాలు, సామాజిక న్యాయ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీ విస్తరణకు, పాదయాత్ర విజయవంతానికి కృషి చేస్తామని వారు ప్రతినబూనారు.

కూరగాయల సంతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
తల్లంపాడు సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్



ఖమ్మం రూరల్, నవంబర్ 11 (జనంసాక్షి):
మండల పరిధిలో ని తల్లంపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కూరగాయల సంతను బుధవారం గ్రామ సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్, ఉప సర్పంచ్ గుడిబోయిన అరవింద్ ల చేతులేదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరారాద్దాం గ్రామంలో ఏర్పాటు చేసిన కూరగాయల సంతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ సూచించారు. గ్రామ ప్రజలు నిత్యం కూరగాయల కోసం ఖమ్మం వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దీంతో గ్రామస్థులు వారి కోరిక మేరకు సంత ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సంత తల్లంపాడు తో పాటు చుట్టుపక్క గ్రామాలైన పొన్నెకల్లు, నరసింహ పురం, గోపాలరావుపేట, మునిగేపల్లి, ఎడపల్లి తదితర గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శేఖర్, నవీన్, తిరపయ్య, విజయ్, గోపి, సిపిఎం నాయకులు యామిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు..

ఇల్లందు ఏరియాలో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి.బాలరాజు విస్తృత పర్యటన

టేకులపల్లి, నవంబర్ 11(జనంసాక్షి):
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పిబాలరాజు బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ముందుగా కోయగూడెం ఓపెన్‌కాస్ట్ (కే ఓ సి) గనిని సందర్శించి, చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులతో మాట్లాడి, చెక్‌పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా జనరల్ అస్సిసేంట్స్ సిబ్బంది పనితీరును పరిశీలించారు. చెక్ పోస్టు వద్ద లారీల రాకపోకలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ లారీ నంబర్, డ్రైవర్ పేరు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర వివరాలను నమోదు చేయడంతో పాటు బ్రీత్ ఎనలైజర్ ద్వారా డ్రైవర్లను పరీక్షించి అనంత రం లారీలను అనుమతిస్తున్న తీరును పరిశీలిం చారు.అనంతరం కే ఓ సి వ్యూ పాయింట్‌ను సందర్శించి, గనిలో జరుగుతున్న పనులను పరిశీలించారు.తదుపరి పాత కేబుల్స్ నిల్వ ప్రాంతం ఐరన్ స్క్రాప్ యార్డును సందర్శించి, అక్కడ నిల్వ ఉన్న ఇనుప సామగ్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భం గా జమేదార్లు,సెక్యూరిటీ గార్డులకు దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం, అప్రమత్తంగా వ్యవహరించడం, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించా లని తెలిపారు. అనంతరం ఇల్లందు ఏరియాలోని ఎన్‌టీఎఫ్ (ఔఈ) బృందంతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎఫ్ఐఆర్ నమోదు విధానం, దొంగతనాల కేసులపై తీసుకోవా ల్సిన చర్యలు, ఇటీవల జరుగుతున్న కేబుల్ దొంగతనాలను అరికట్టే మార్గాలు, స్క్రాప్‌కు సంబంధించిన భద్రతా చర్యలపై వివరంగా చర్చించి అవగాహన కల్పించారు. స్క్రాప్ నిల్వలు, తరలిం పులపై నిరంతర నిఘా ఉంచాలని, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యాక్టింగ్ సెక్యూరిటీ ఆఫీసర్ నరసింహారావు, జమేదార్లు, సెక్యూరిటీ గార్డులు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



బాలల్లో కళా ప్రతిభకు బాలోత్సవ్ వేదిక

- బాలల నృత్య విన్యాసాలతో ఖమ్మంలో సందడి
- రెండు రాష్ట్రాల నుంచి నుంచి 300 మందికి పైగా బాల కళాకారుల హాజరు
- భారతీయ కళా వారసత్వాన్ని కొనసాగించాలి: అడిషనల్ సీపీ రామానుజం



ఖమ్మం, నవంబర్ 11, (జనంసాక్షి) :

భారతీయ కళలు, సంస్కృతి, సంప్రదాయాల వారసత్వాన్ని భావితరాలకు అందించాలని, పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీసేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని జిల్లా అడిషనల్ పోలీస్ కమిషనర్ రామానుజం అన్నారు. సెల్‌ఫోన్ వ్యసనానికి పిల్లలు దూరంగా ఉండాలని, కళలు, నృత్యాలు నేర్చుకోవడం ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఎదుగుతారని పేర్కొన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో వారధి ఫౌండేషన్, ఖమ్మం డాన్సర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఖమ్మం బాలోత్సవ్ వేడుకలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామానుజం మాట్లాడుతూ భారతీయ కళారూపాలు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ఆకట్టుకుంటున్నాయని, సంప్రదాయ జానపద కళలకు సినిమాల్లోనూ రోజురోజుకూ ప్రాధాన్యం పెరుగుతోందని తెలిపారు. ఖమ్మం డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాయల నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో వారధి ఫౌండేషన్ చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ బాలోత్సవ్‌లో పాల్గొనడమే చిన్నారులకు గొప్ప విజయమని అన్నారు. పిల్లల్లో దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని వెలికితీసి, వారికి రాష్ట్రస్థాయి వేదిక కల్పించాలనే లక్ష్యంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ పిల్లలను పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో బాల కళాకారులు తరలిరావడం ఆనందంగా ఉందన్నారు.

నృత్యాలతో అలరించిన చిన్నారులు

బాలోత్సవ్ తొలిరోజు నిర్వహించిన నృత్య పోటీలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్, నల్గొండ తదితర జిల్లాల నుంచి 300 మందికి పైగా బాలబాలికలు పాల్గొన్నారు. సంప్రదాయ విభాగాల్లో జూనియర్, సీనియర్ కేటగిరీల్లో చిన్నారులు తమ ప్రతిభను చాటారు. సంప్రదాయ వస్త్రధారణలో సంగీతానికి అనుగుణంగా లయబద్ధంగా అడుగులు వేస్తూ చేసిన నృత్య ప్రదర్శనలు సభికులను ఉర్రూతలూగించాయి. నెమళ్లు నాట్యం చేసినట్లుగా చిన్నారులు చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారీ డిజిటల్ తెర, రంగురంగుల డిజిటల్ లైట్ల వెలుగుల్లో సాగిన నృత్యాలను తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకిస్తూ మురిసిపోయారు. సోలో క్లాసికల్, ఫోక్ డాన్స్ విభాగాల్లో 200 ఎంట్రీలు, గ్రూప్ క్లాసికల్, ఫోక్ డాన్స్ విభాగాల్లో 40 ఎంట్రీలు, ఫ్యాన్సీ డ్రెస్ విభాగంలో 50 ఎంట్రీలు నమోదయ్యాయి. ఆయా విభాగాల్లో బాలబాలికలు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను కనువిందు చేస్తున్నారు. ఖమ్మంలో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ రాష్ట్రస్థాయి బాలోత్సవ్‌కు వివిధ జిల్లాల నుంచి విశేష స్పందన లభిస్తోంది. వారధి ఫౌండేషన్ చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న ఈ వేడుకలు చిన్నారుల్లో కళల పట్ల ఆసక్తిని పెంపొందించడంతోపాటు వారి ప్రతిభకు ప్రోత్సాహాన్నిస్తున్నాయి. పోటీలు గురువారం సాయంత్రం వరకు కొనసాగనున్నాయి. అనంతరం జరిగే బహుమతి ప్రదానోత్సవంలో విజేతలకు అతిథులు బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, డాక్టర్ జంగాల సునీల్‌కుమార్, గ్రంథాలయ చైర్మన్ ఖాదర్‌బాబా, డాక్టర్ కాటమనేని రాజకుమార్, నృత్యదర్శకులు ఆర్.ఎన్.ప్రసాద్, న్యాయనిర్ణేతలు లింగం శ్రీనివాసరావు, జైపాల్, ఖమ్మం డాన్సర్స్ అసోసియేషన్ బాధ్యులు చిక్కుళ్ల వెంకటేష్, పగిల్లపల్లి రాజు, రాజేష్, భవాని శంకర్, ముకేశ్, నాని, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఈ నెల 13న అండర్-16 క్రికెట్ జట్టు ఎంపికలు



ఖమ్మం కార్పొరేషన్, (జనంసాక్షి):

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అండర్-16 క్రికెట్ టోర్నమెంట్‌కు ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్ల ఎంపిక పోటీలు ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ , కార్యదర్శి జి. వీరేశ్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం నగరంలోని మమత రోడ్, మధురానగర్ రోడ్ నంబర్ 4లోని విన్‌ఫీల్డ్ స్కూల్ పక్కన గల 'ఎస్.ఎస్. క్రికెట్ నెట్స్' నందు ఉదయం 10:00 గంటల నుండి ఈ ఎంపికలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు తప్పనిసరిగా తెల్లటి యూనిఫాం , సొంత క్రికెట్ కిట్, మరియు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో సకాలంలో హాజరు కావాలని సూచించారు. ఇతర పూర్తి వివరాలకు 9848882551 నంబర్‌ను సంప్రదించవచ్చని వారు కోరారు.



రెండు రాష్ట్రాల సర్వే హద్దులు గుర్తింపు

మధిర, నవంబర్ 11 (జనంసాక్షి):

భూముల రీ సర్వేలో భాగంగా ఎర్రుపాలెం మండలంలోని కేసిరెడ్డిపల్లి, ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలంలోని గూడెం మాధవరం, పెద్దాపురం గ్రామాల సమీపంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు నిర్ధారణ బుధవారం జరిగింది. ఖమ్మం జిల్లా డి? ఐ ధర్మారావు, ఎన్టీఆర్ కృష్ణ జిల్లా నందిగామ ఆఎ సాంబశివరావుల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సునీత ఎలిజబెత్ , ఆర్ ఐ రవికుమార్, సర్వేయర్ రాజశేఖర్ , వీరులపాడు మండల జయంతి విలేజ్ సర్వేయర్ జయంతి గ్రామ సర్వేయర్, ఉ మాధవరం గ్రామ సర్వేయర్, కేశిరెడ్డిపల్లి జిపిఓ లైసెన్స్ సర్వేయర్లు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో శ్రీనిధి విద్యార్థినికి సిల్వర్ మెడల్

మధిర, నవంబర్ 11 (జనంసాక్షి):

స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో మధిర మండల జట్టు ద్వితీయ స్థానం సాధించి ద్వితీయ బహుమతి కైవసం చేసుకుంది. ఈ జట్టులో శ్రీనిధి పాఠశాలకు చెందిన విద్యార్థిని టి. రితిజ్ఞ ప్రాతినిధ్యం వహించి అద్భుత ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది . ఈ సందర్భంగా పాఠశాల స్కూల్ అసెంబ్లీలో విద్యార్థినికి లభించిన సిల్వర్ మెడల్‌ను పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. చందు గారి చేతుల మీదుగా అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ బి. అంజన్ బాబు,ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు, పీడీ ప్రవీణ్ కుమార్, పీఈటీ శివ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



రాజకీయ పార్టీల భాగస్వామ్యంతోనే ఓటర్ల జాబితా పారదర్శకత: కలెక్టర్ దివాకర టి ఎస్

1,75,840 నోటీసులలో 1,75,753 నోటీసులను పంపిణీ చేసి విచారణ నిర్వహించినట్లు స్పష్టం చేశారు. నోటీసుల విచారణ ప్రక్రియను నవంబర్ 26 నాటికి పూర్తి చేసి, నవంబర్ 30న ఓటర్ల తుది జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు. తొలగించబడిన ఓటర్ల జాబితాను పోలింగ్ కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల నోటీస్ బోర్డుల్లో, సీఈఓ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు ప్రత్యేక ఎన్యూమరేషన్ ఫారమ్ ద్వారా తమ ప్రస్తుత నివాస పరిధిలోని ఈఆర్ఓ/ ఏఈఆర్ఓ/బిఎల్ఓ లకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు (ఫారమ్-18) పురోగతిపై కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 6 నాటికి దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసిందని, జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,09,942 ఫారమ్-18 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అందులో ఇప్పటివరకు 52,163 దరఖాస్తులను ఆమోదించామని, 2,353 దరఖాస్తులను నిబంధనల ప్రకారం తిరస్కరించామని, మిగిలిన 55,426 దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన ఈఆర్ఓ/ ఏఈఆర్ఓ/బిఎల్ఓల స్థాయిలో వేగవంతంగా జరుగుతోందని తెలిపారు. నవంబర్ 20 నాటికి డ్రాఫ్ట్ రోల్ తయారీ పూర్తి చేసి, నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తామని, డిసెంబర్ 30న ఎమ్మెల్సీ తుది ఓటర్ల జాబితా విడుదలవుతుందని అన్నారు. మధ్యలో పెండింగ్‌లో ఉన్న కొత్త ఓటరు నమోదు (ఫారమ్-6), ఆక్షేపణలు (ఫారమ్-7), మార్పులు/చేర్పులు (ఫారమ్-8) దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు నిబంధనల మేరకు నూతన పోలింగ్ కేంద్ర ఏర్పాట్లకు ప్రతిపాదనలు చేసినట్లు, ఇట్టి ప్రతిపాదనలపై అభ్యంతరాలు వుంటే వ్రాతపూర్వకంగా శనివారం లోగా తెలపాలని కలెక్టర్ అన్నారు. రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్లను చురుగ్గా భాగస్వాములను చేసి, అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి విడిపోకుండా సహకరించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఎస్డీసీ సదానందం, కలెక్టరేట్ ఎన్నికల డీటీ అన్సారీ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బిఎస్పి పార్టీ ప్రతినిధి వేల్పుల రామయ్య, టీడీపీ పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, బిజెపి పార్టీ ప్రతినిధి వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బి. వేణుగోపాల్, మంకెన రమేష్, సిపిఎం పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, సీపీఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఏ. విప్లవ కుమార్, ఐఎన్సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



పల్లెపహాడ్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి

పల్లెపహాడ్ గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బత్తిని నరేష్, పీఏసీఎస్ డైరెక్టర్ సూగూరి హరిబాబు, వార్డు సభ్యులు గజ్జెల్లి కల్యాణి, పరమేష్, శైలజ, ఉమేష్, మాజీ సర్పంచ్ సుబ్బారు వెంకటేష్, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ ఎగ్గిరి యాదగిరి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండీ యూసుఫ్, గ్రామ శాఖ అధ్యక్షులు జీడి ఎల్లేందర్, ఓబీసీ అధ్యక్షులు కొత్తపల్లి గోవర్ధన్, సత్యనారాయణ, శ్రీను, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

కల్లూరు నవంబర్ 11(జనంసాక్షి)

కల్లూరు మున్సిపాలిటీ పరిధి రామానగర్లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవమునకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం పాల్గొన్నారు. ఇందిరమ్మ గృహం మంజూరి గృహప్రవేశం చేసిన కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు యమునా ఏడుకొండలు దంపతులు మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి గడ్డి ఇంట్లో ఉంటూ ఎన్నో ఇబ్బందులు పడ్డామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు ఇచ్చి మాకు సహాయ సహకారాలు అందించిన సత్తుపల్లి ఎమ్మెల్యే కి కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . అనంతరం ఎమ్మెల్యే మట్టారాగమై దయానంద దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మునిసిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, 11వ వార్డు కౌన్సిలర్,కిష్టంశెట్టి లక్ష్మి ఏడుకొండలు, కల్లూరు తాసిల్దార్ బ్రహ్మేశ్వరరావు, కల్లూరు మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి,, కల్లూరు ఎస్సై నాగరాజు యాదవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, ఏనుగు సత్యంబాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా చౌదరి, ఆలకుంట నరసింహారావు, కుంచాల గురవయ్య, కుంచాల వీరయ్య, తిరుపతి బిక్షం, కొండూరి కిరణ్ కుమార్, బోబోలు కృష్ణయ్య, పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్నేరు కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో జాప్యం ? అధికారుల పర్యవేక్షణ లోపంపై బీజేపీ ఆగ్రహం!

మున్నేరు కేబుల్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయాలి: నెల్లూరి కోటేశ్వరరావు

ఖమ్మం, (జనంసాక్షి) :

ఖమ్మం నగరంలోని మున్నేరు వాగుపై నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి పనులను బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తికాకపోవడం వల్ల ప్రజలు, వాహనదారులు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఇంజనీర్ల ప్రత్యక్ష పర్యవేక్షణలో పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి సమీపంలోని ఇళ్లలోకి దుమ్ము, ధూళి చేరకుండా తగిన నియంత్రణ చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను కోరారు.

అధికారుల పర్యవేక్షణ లోపాలు, నిర్మాణ జాప్యాన్ని వెంటనే సరిదిద్దుకోవాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుబ్బారావు, దోకుపర్తి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు రవి రాథోడ్, రాష్ట్ర మోర్చా ఉపాధ్యక్షులు శ్యామ్ రాథోడ్, అనిత, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, కోశాధికారి కొనతం లక్ష్మీనారాయణ, ఆఫీస్ సెక్రటరీ రవి గౌడ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి కందుల శ్రీకృష్ణ, మోర్చా అధ్యక్షులు ఆర్.వి.ఎస్. యాదవ్, నరుకుల వెంకటేశ్వర్లు, రీగల్ ప్రతాప్, శాసనాల సాయిరాం, ఈదుల వీరభద్రం, వీరభద్ర ప్రసాద్, శ్రీలక్ష్మి, రెడ్డి వెంకటరమణ తదితర నాయకులు పాల్గొన్నారు.



విద్యతోనే సమాజ ప్రగతి.. ఆజాద్ ఆశయాలకు త్రివేణి నీరాజనం

ఖమ్మం, (జనంసాక్షి) :

భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఖమ్మంలోని త్రివేణి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ విద్యావ్యవస్థ అభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషి, విద్యారంగంలో తీసుకొచ్చిన సంస్కరణలు, అందరికీ నాణ్యమైన విద్య అందించాలనే ఆయన ఆశయాలను విద్యార్థులకు వివరించారు. డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. విద్య అనేది వ్యక్తి వికాసానికే కాకుండా సమాజ అభ్యున్నతికి కూడా అత్యంత శక్తివంతమైన సాధనమని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

మధిర, నవంబర్ 11 (జనంసాక్షి):

భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిరలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవీంద్రారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ, అధ్యాపకులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవీంద్రారెడ్డి మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ విద్యా రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయులని కొనియాడారు. స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యావ్యవస్థ పటిష్టతకు పునాదులు వేశారని తెలిపారు. విద్య అనేది కేవలం ఉద్యోగ సాధనకే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, సమాజ అభివృద్ధికి, దేశ పురోగతికి దోహదపడే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యకు అత్యంత ప్రాధాన్యత నిచ్చిన గొప్ప దార్శనికుడని అన్నారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందించాలనే ఆయన ఆశయాలు నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా విద్య, ఉన్నత విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థులు తమకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని నిరంతర అభ్యాసం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్. ఇందిర, డాక్టర్ పి. సుజాత, డాక్టర్ వి. నాగరాజు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



మౌలానా అబుల్ కలాం ఆజాద్

జీవితం స్ఫూర్తిదాయకం

అదనపు కలెక్టర్ డా.శ్రీజ

ఖమ్మం, కార్పొరేషన్ నవంబర్ 11(జనంసాక్షి)

స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం స్ఫూర్తిదాయకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు, సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆజాద్ అన్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. రామ్మూర్తి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. పురందర్, జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని అబుల్ కలాం ఆజాద్‌కి నివాళులర్పించారు.



అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

- జాతీయ విద్యా దినోత్సవాన్ని విస్మరించిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు
- మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాకూబ్ పాషా

కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 11, (జనంసాక్షి):

భారతదేశానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంఘం అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా కొనియాడారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ముస్లిం ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.భారత స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించిన ఆజాద్, దేశంలో విద్యావ్యాప్తికి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు.స్వాతంత్ర్యం అనంతరం దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి, విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన హయాంలోనే ఐఐటీలు, ఐఐఎంలు, యూజీసీ వంటి విద్యాసంస్థలకు పునాదులు పడ్డాయని గుర్తుచేశారు.ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించాల్సి ఉండగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన నాయకుడు కావడంతోనే ఆయన సేవలను విస్మరిస్తున్నారనే భావన కలుగుతోందని వ్యాఖ్యానించారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆజాద్ జయంతిని మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా ప్రకటించారని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ మైనార్టీల సంక్షేమాన్ని విస్మరిస్తోందని విమర్శించారు. ఇదే విధానం కొనసాగితే రానున్న ఎన్నికల్లో ప్రజల నుంచి తగిన గుణపాఠం తప్పదని యాకూబ్ పాషా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లా బేగ్, కార్యదర్శి ముంతాజ్ అలీ, ఖుర్షీద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





దేవరకొండ, నవంబర్ 11 (జనంసాక్షి):
ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సాహం అందించేందుకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.దేవరకొండ మండలం గిరిజానగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి గురుకులాల క్రీడా పోటీలను బుధవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు.ఈ నెల 11 నుంచి 16వ తేదీ వరకు అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో జరిగే పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 15 గురుకులాల విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, హైజంప్, లాంగ్‌జంప్, చెస్ తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వనజా రాణి, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, లోకసాని శ్రీధర్ రెడ్డి, కొర్ర రాంసింగ్ నాయక్, నేనావత్ బుజ్జి హరిలాల్ నాయక్, మండల సర్పంచులు, కొండూరు పవన్ కుమార్, అంగిరేకుల నాగభూషణం, మాస భాస్కర్, వైఎస్ కరుణాకర్, ఆర్సిఓ స్వప్న, ప్రిన్సిపాల్లు సాగర్, మల్లిశ్వరి, రవి కుమార్, సీనియర్ పీడీ భాస్కర్, శ్రీనివాస్,పి డి నాగేంద్ర బాబు,పి ఈ టీ రమేష్ గురుకుల ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా వడ్డ రమేష్ సేవలు అభినందనీయం

యశోద హాస్పిటల్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

ప్రజలకు ఆరోగ్య సేవలు చేరువ చేయడంలో ముందడుగు

దేవరకొండ, నవంబర్ 11 (జనంసాక్షి):
ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా, పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో దేవరకొండ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు వడ్డ రమేష్ చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు కొనియాడారు. ఆయన సహకారంతో బుధవారం యశోద హాస్పిటల్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వడ్డ రమేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా దేవరకొండ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ పాల్గొన్నారు. సామాన్య ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందుబాటులోకి తీసుకురావడం మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రజా సేవలో భాగంగా వైద్య శిబిరానికి సహకారం అందించిన వడ్డ రమేష్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ గాజుల ఉషారాణి, అధ్యక్షురాలు వనం మణిమ్మ, కార్యదర్శి సింగిశెట్టి జ్యోత్స్న, కోశాధికారి పానుగంటి రాధ, గాజుల రాజేష్, వనం భిక్షమయ్య, బీఆర్ఎస్ నాయకులు రాఘు వాచారి, రామకృష్ణ, సత్యం, నరేందర్, నరసింహ నాయక్, బాబా, చిత్రం యేసబు, లక్ష్మణ్, విజయ్, కోటేష్, భీమా నాయక్, జాగ్రూ బావోజీ, అరుణ్ నాయక్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో జోరుగా
'ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం'

14వ వార్డులో పనులను స్వయంగా పర్యవేక్షించిన చైర్‌పర్సన్ మోగదాల పావని, కౌన్సిలర్ ఉడుగు జ్యోతి

సమస్యల పరిష్కారానికి జేసీబీలతో ముమ్మరంగా పనులు

చౌటుప్పల్, నవంబర్ 11(జనంసాక్షి)
చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని 14వ వార్డు కాటమయ్య కాలనీలో 'ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని' ముమ్మరంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్, కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ ఆదేశాల మేరకు బుధవారం కాలనీలోని ప్రతి వీధిలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడం, డ్రైనేజీ మోరీలలో పేరుకుపోయిన చెత్తను తీసివేయడం, ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మలను నరికివేసే పనులను వేగవంతం చేశారు. ఈ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్, 14వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి ఉడుగు జ్యోతి రమేష్‌తో కలిసి స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు స్థానిక ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వార్డులోని డ్రైనేజీ సమస్యలను తెలుసుకున్నారు. సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో జేసీబీలు, డోజర్లను ఉపయోగించి పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం చైర్‌పర్సన్, కౌన్సిలర్ పారిశుధ్య సిబ్బందితో మాట్లాడి వారిని ఉత్సాహపరిచారు. "మన వార్డును – మనమే శుభ్రంగా ఉంచుకుందాం" అని పిలుపునిస్తూ, తడి-పొడి చెత్తను విడివిడిగా స్వచ్ఛ ఆటోలకే ఇవ్వాలని కాలనీవాసులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, వార్డు అధికారి కిరణ్, జవాన్లు నరసింహ, అంజయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ సునీల్, బిల్ కలెక్టర్ వెంకటేష్, స్వచ్ఛ ఆటో డ్రైవర్ యాదయ్య మరియు దాదాపు 80 మంది మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దవూర ఏఎంఆర్ ఎస్ఎల్‌బీసీ కాలువలో రసాయన వ్యర్థాల కలకలం

లారీతో సహా నిందితుడు అరెస్ట్

- సీసీటీవీ పుటేజీ ఆధారంగా లారీని గుర్తించిన పెద్దవూర పోలీసులు
- దివిస్ కంపెనీ నుంచి బీదర్‌కు తరలిస్తుండగా మిగిలిన వ్యర్థాలను కాలువలో వదిలిన వైనం
- ప్రతిభ కనబరిచిన ఎస్ఐ గోపాల్‌రావు- సిబ్బందిని అభినందించిన ఉన్నతాధికారులు

పెద్దవూర, నవంబర్ 11 (జనంసాక్షి)
పెద్దవూర మండల పరిధిలోని చింతపల్లి గ్రామ శివారులో ఉన్న ఏఎంఆర్ ఎస్ఎల్‌బీసీ వరద కాలువ లో రసాయన వ్యర్థాలు పారబోసిన కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. సాంకేతిక పరి జ్ఞానాన్ని, సీసీటీవీ కెమెరాలను ఉపయోగించి నింది తుడిని అదుపులోకి తీసుకోవడంతో పాటు నేరానికి ఉపయోగించిన లారీని స్వాధీనం చేసుకున్నారు.

అసలేం జరిగిందంటే..
గత నెల అక్టోబర్ 31వ తేదీ రాత్రి లేదా నవంబర్ 1వ తేదీ తెల్లవారుజామున ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గుర్తు తెలియని వాహనంలో రసాయన వ్యర్థాలను తీసుకువచ్చి చింతపల్లి గ్రామ శివారులోని ఎస్ఎల్‌బీసీ వరద కాలువ నీటిలో పారబోశారు. ఈ ప్రమాదకర రసాయనాల కారణంగా కాలువ నీరు ఎరుపు రంగులోకి మారిపోవడంతో పాటు అందులోని జలచరాలు, జీవరాశులు మృత్యువాత పడ్డాయి. దీనిని గమనించిన స్థానికులు, ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు వెంటనే స్పందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సీసీటీవీ నిఘాతో గుట్టురట్టు..
కేసు దర్యాప్తులో భాగంగా పెద్దవూర పోలీసులు ఆ ప్రాంతంతో పాటు చుట్టుపక్కల పోలీస్ స్టేషన్ల పరిధిలోని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. రసాయనాలు తరలించిన మార్గాన్ని విశ్లేషించి అశోక్ లేలాండ్ లారీ నంబర్‌ను గుర్తించారు. ఈ క్రమంలో బుధవారం పోతునూరు గ్రామ శివారులోని టోల్ గేట్ వద్ద నిఘా పెట్టి సదరు వాహనాన్ని, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.
వనస్థలిపురం (హైదరాబాద్) ఎఫ్‌సీఐ కాలనీకి చెందిన అంగోత్ మోతీలాల్ నాయక్ (తండ్రి: మత్రియ) ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తేల్చారు. నిందితుడి నుంచి అశోక్ లేలాండ్ లారీని (నెం: టీఎస్-12- యు సి-1217) స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

నిందితుడు పోలీసుల విచారణలో వెల్లడించిన వివరాల ప్రకారం..
అక్టోబర్ 4వ తేదీన చౌటుప్పల్ శివారులోని 'దివిస్' కంపెనీ నుంచి 'స్పెంట్ యాసిడ్' రసాయన పదార్థాన్ని తన ట్యాంకర్‌లో లోడ్ చేసుకున్నాడు. దానిని కర్ణాటక రాష్ట్రం బీదర్‌లోని ఎస్పీఆర్ ఇండస్ట్రీస్‌కు తరలించి అన్లోడ్ చేశాడు. అయితే అన్లోడ్ చేసే సమయంలో కొంత రసాయన పదార్థం ట్యాంకర్ లోపల జామ్ కావడంతో పూర్తిగా రాలేదు. దీనిని ఎలాగైనా వదిలించుకోవాలని పథకం వేసిన నిందితుడు, అక్టోబర్ 31న సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరాడు. గతంలో రంగుండ్ల గ్రామానికి వెళ్లే సమయంలో చూసిన పెద్దవూర మండలం చింతపల్లి శివారులోని ఎస్ఎల్‌బీసీ వరద కాలువను గుర్తుకు తెచ్చుకున్నాడు. నవంబర్ 1న తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో అక్కడకు చేరుకుని లారీ ట్యాంకర్‌లో మిగిలిన రసాయన వ్యర్థాలను పైపు ద్వారా కాలువ నీటిలో వదిలేసి హైదరాబాద్‌కు పరారయ్యాడు. తిరిగి బుధవారం మాచర్ల వైపు వెళ్తుండగా పోతునూరు టోల్ గేట్ వద్ద పోలీసులకు చిక్కాడు.

అభినందనలు:
ప్రజారోగ్యానికి, పర్యావరణానికి ముప్పుగా మారిన ఈ ఘటనపై వెంటనే స్పందించి, సమర్థవంతమైన దర్యాప్తుతో నిందితుడిని పట్టుకుని లారీని స్వాధీనం చేసుకున్న పెద్దవూర ఎస్ఐ జె. గోపాల్‌రావు మరియు పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.





జనంసాక్షి కథనానికి స్పందన

ఎరువుల దుకాణాల్లో అధికారుల ఆకస్మిక తనిఖీలు

వరికి బదులు ఆరుతడి పంటలే మేలు: కె. జగదీశ్ రెడ్డి

మాడుగులపల్లి, నవంబర్ 11 (జనంసాక్షి):
మాడుగులపల్లి మండల కేంద్రంలో ఎరువుల వ్యాపారులు అక్రమాలకు పాల్పడుతున్నారంటూ జనం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించారు బుధవారం నాడు మండల కేంద్రంలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాలను మిర్యాలగూడ సహాయ వ్యవసాయ సంచాలకులు కె. జగదీశ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా దుకాణాల్లోని నిల్వల వివరాలు, అమ్మకాల రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యాపారులు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను గరిష్ట నిలకడ ధర (ఎమ్మార్పీ) కంటే ఎక్కువకు విక్రయించినా, లేదా కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురిచేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రైతులను పీడించే చర్యలను



ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు ఈ సందర్భంగా స్థానిక రైతులతో మాట్లాడిన సహాయ వ్యవసాయ సంచాలకులు జగదీశ్ రెడ్డి రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో ప్రతికూల మార్పులు చోటుచేసుకుని వర్షపాతం తగ్గే అవకాశం ఉందన్నారు నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని రైతులు నీటి వినియోగం ఎక్కువగా ఉండే వరి సాగును తగ్గించుకోవాలని సూచించారు దానికి





బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలైన పెసర, మినుములు, జొన్న వంటి ఆరుతడి పంటలను సాగు చేసి లాభాలు పొందాలని పిలుపునిచ్చారు ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎం. శివరాం కుమార్ , వ్యవసాయ శాఖ సిబ్బంది స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.



అనిల్ కుటుంబాన్ని ఆశీర్వదించిన నల్లమోతు

మాడ్గులపల్లి నవంబర్ 11 (జనం సాక్షి):
మాడ్గులపల్లి మండలం ఇస్కబావిగూడెం గ్రామానికి చెందిన వల్లపుదాసు అనిల్ నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లమోతు భాస్కర్ రావు హాజరయ్యారు అనిల్ కుటుంబ సభ్యులను పలకరించి, కొత్త ఇంట్లో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, నిమ్మల నవీన్ రెడ్డి, సీతారాం రెడ్డి, గుర్రం వెంకట్ రెడ్డి, తంగెళ్ల శ్రీనివాస రెడ్డి, అశోక్, శేఖర్, పుట్ట శ్రీను తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఉన్నత ఉద్యోగానికి రాజీనామా

పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలోకి యార్కల శ్రీనివాస్ గౌడ్. నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకే ప్రజా జీవితంలోకి అడుగు.. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ ప్రకటన

నల్లగొండ, నవంబర్ 11 (జనం సాక్షి):
ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాన్ని వదులుకొని ప్రజాసేవే లక్ష్యంగా యార్కల శ్రీనివాస్ గౌడ్ రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నారు. నల్లగొండ?ఖమ్మం?వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ప్రకటించారు.అటవీ శాఖలో ఉన్నత హోదాలో పనిచేసిన ఆయన.. నిరుద్యోగ యువత సమస్యలు, ఉద్యోగ భద్రత, ఉపాధి అవకాశాలు, విద్యావ్యవస్థలో మార్పుల కోసం శాసనమండలిలో గళం వినిపించడమే తన లక్ష్యమని తెలిపారు.ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా కాకుండా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలుస్తానని స్పష్టం చేశారు. పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత హక్కుల కోసం నిరంతరం పోరాడతానన్నారు.ప్రభుత్వ ఉద్యోగాన్ని వీడి ఎన్నికల బరిలోకి దిగుతున్న శ్రీనివాస్ గౌడ్ నిర్ణయం రాజకీయ, విద్యావంతుల వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆయన అభ్యర్థిత్వం ఎన్నికల్లో ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.



ఉపాధి మెట్లకు శిక్షణ

కూలీలకు పనులు కల్పించడంలో మెట్లు కీలకం

ఎంపీడీవో సునీత

నూతనకల్ నవంబర్ 11(జనంసాక్షి)
విబి జి రాంజీ పథకం లో మేట్ల శిక్షణ అవగాహనా కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయం నూతనకల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పనులు కల్పించడంలో మెట్లు కీలకమని అన్నారు. మేట్స్ తో ప్రతిజ్ఞ చేయించారు.ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్స్ గా మద్దిరాల ఏపీవో గుండు వెంకన్న, ఈసీ,చారి శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎంపీవో హరినింగ్,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంటెన్స్, మేట్స్ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండలో 480 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

అర్హులైన వారు డిసెంబర్ 5లోగా మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకోవాలి: కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 11,(జనం సాక్షి):
నల్లగొండ పట్టణ ప్రజలకు ప్రభుత్వం గృహ నిర్మాణానికి సంబంధించి కీలక ప్రకటన చేసింది. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో ఉన్న మామిళ్లగూడ వద్ద 480 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించేందుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. జీ+5 విధానంలో బ్లాకుల వారీగా ఈ ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.ప్రభుత్వం జీఓఆర్టీ నంబర్ 579 ద్వారా ఈ ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేసింది. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.8.50 లక్షల వ్యయం నిర్ణయించారు. ఇందులో ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ అందించనుండగా, మిగిలిన రూ.3.50 లక్షలను లబ్ధిదారులు తమ వాటాగా చెల్లించాల్సి ఉంటుంది.



దరఖాస్తుకు అర్హతలు ఇవే..
నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివసించే అర్హులైన వారు మీ సేవా కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో డిసెంబర్ 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.
దరఖాస్తు చేసుకునే వారికి ఉండాల్సిన అర్హతలు:
– నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సొంత ఇల్లు లేదా ప్లాట్ ఉండకూడదు.
– కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షలకు మించకూడదు.
– ఒక కుటుంబం నుంచి ఒక్కరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.
– దరఖాస్తుదారు తప్పనిసరిగా నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివాసి అయి ఉండాలి.
అర్హత కలిగిన వారు నిర్దీత గడువులోగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.

మోటకొండూరులో తీన్మార్ మల్లన్న పాదయాత్ర

జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులతో ముచ్చటించిన మల్లన్న

ప్రజా సమస్యలు తెలుసుకుంటూ కొనసాగుతున్న బీసీ రాజ్యాధికార యాత్ర

మోటకొండూరు, నవంబరు 11(జనం సాక్షి):-
బీసీ రాజ్యాధికార యాత్రలో భాగంగా తీన్మార్ మల్లన్న మోటకొండూరు మండలంలో పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. వారి చదువులు, పాఠశాల పరిస్థితులు, లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని విద్యార్థులకు సూచించారు.పాదయాత్రలో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తున్న మల్లన్నను పలువురు పెద్దమ్మలు ఆప్యాయంగా పలకరించారు. వారి కుటుంబ పరిస్థితులు, గ్రామ సమస్యలను ఆయనతో పంచుకున్నారు. ఈ యాత్రలో ఓ దివ్యాంగుడు మల్లన్నను కలిసి తన ఇబ్బందులను వెళ్లబోసుకుంటూ గోడు వెళ్లబోసుకున్నారు. ఆయన సమస్యలను శ్రద్ధగా విన్న మల్లన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఈ పాదయాత్ర ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

